

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

బరి నుండి తప్పుకున్న రెబల్స్

- 'రామసహాయం' ఎంట్రీ.. తప్పుకున్న నెహ్రూనాయక్..
- కాంగ్రెస్‌కు ఊరట... 'జంగా' పయనమెటు ?





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ కురువృద్ధుడు, మాజీ ఎంపి రామసహాయం సురేందర్‌రెడ్డి రీ ఎంట్రీ సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ రెబల్‌గా వున్న మాలోత్ నెహ్రూనాయక్‌తో చర్చలు జరిపి స్వయంగా వచ్చి తన నామినేషన్‌ను ఉపసంహరించుకునేలా చేయడం చర్చకు దారితీసింది. జిల్లాలో వరంగల్ పశ్చిమ ఎన్నికల బరి నుండి కాంగ్రెస్ రెబల్ జంగా రాఘవరెడ్డి, డోర్నకల్ (ఎస్టీ) నియోజకవర్గం నుండి కాంగ్రెస్ రెబల్ మాలోత్ నెహ్రూనాయక్‌లు తమ నామినేషన్‌లు ఉపసంహరించుకోవడం కాంగ్రెస్ పార్టీకి ఊరటనిచ్చింది. టిపిసిసి, ఎఐసిసి నేతలు గత రెండ్రోజులుగా రెబల్స్‌గా నామినేషన్లు వేసిన కాంగ్రెస్ పార్టీ నేతలను హైద్రాబాద్‌కు పిలిపించి చర్చలు జరిపారు. నామినేషన్ ఉపసంహరించుకున్న నేతలకు డిసిసి అధ్యక్ష పదవులతోపాటు ఎమ్మెల్సీ, నామినేటెడ్ పోస్టులను ఇవ్వడానికి హామినివ్వడంతో బరి నుండి తప్పుకున్నారు. దీంతో వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి, డోర్నకల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్‌లకు ఉపశమనం కలిగింది. దీంతో కాంగ్రెస్ వర్గాల్లో మరింత జోష్ పెరిగింది. స్వయంగా ఆర్‌ఎస్, అభ్యర్థి రామచంద్రునాయక్‌ల సమక్షంలో నెహ్రూనాయక్ తన నామినేషన్‌ను ఉపసంహరిం చుకోవడం గమనార్హం. ఆర్‌ఎస్ ఎంట్రీ డోర్నకల్ నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. 'పశ్చిమ'లో పోటీ నుండి జంగా రాఘవరెడ్డి తప్పుకున్నారు. 'జంగా' కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్‌ఎస్‌లో చేరను న్నట్లు ప్రచారం జరిగినా, టీపీసీసీ, ఎఐసిసి నేతలిచ్చిన హామి మేరకు పోటీ నుండి తప్పుకొని పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వనున్నట్లు ప్రకటించడం కొసమెరుపు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ పశ్చిమ, డోర్నకల్ (ఎస్టీ) నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నాయిని రాజేందర్‌రెడ్డి, రామచంద్రునాయక్‌లకు రెబల్స్ బెడద తప్పింది. బుధవారం నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కావడంతో

▸ మిగతా2లో...

కులవృత్తులకు సీఎం పెద్దపీట..

- గత పాలకులు గొల్ల కురుమలను పట్టించుకోలేదు
- ముఖ్యమంత్రి కెసిఆర్ ను గొల్ల కురుమలు కాపాడుకోవాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్రం వచ్చాక కులవత్తులకు పెద్దపీట వేసిన మహాను భావుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని భషారత్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన గోళ్ల కురుమల ఆత్మీయ సమ్మేళన సమావేశానికి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బక్క నాగరాజు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మా ట్లాడారు. సమైక్య రాష్ట్రంలో పాలించిన పాలకులు గొల్ల కురుమలను పట్టించు కోలేదని వారు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని, ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో గొల్ల కురుమలు అభివృద్ధి చెందారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రైతులకు 24 గంటల ఉచిత కరెంటు రైతు బంధు లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రతి మండల కేంద్రంలో గొల్ల



కురుమలకు ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో రూ.5 కోట్లతో గంగాదేవి ఆలయ నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గొర్ల రాణి ప్రతి ఒక్కరికి ఎన్నికలు అనంతరం డిసెంబర్ 10న డీడీలు కట్టిన వార అందరికీ గోర్లు ఇచ్చేవిధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ ఎన్ని కల్లో గొల్ల కురుమలు టిఆర్‌ఎస్ పార్టీకి అండగా నిలబడి గెలిపించి మూడవ సారి కేసీఆర్ ను ముఖ్యమంత్రి ని చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు గుడివాడ చౌరస్తాలోని ఓంకారేశ్వర ఆలయం సమీపము నుండి గొల్ల కురుమలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మంత్రి దయాకర్ రావు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం

▸ మిగతా2లో...

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి

- కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీతక్క
- తాడ్వాయి మండల పరిధిలో నీ గ్రామాలలో ఇంటింటా ప్రచారం
- సీతక్కకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

నవతెలంగాణ -తాడ్వాయి

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీతక్క అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆమే పేర్కొన్నారు. తాడ్వాయి మండలం నాంపల్లి బంజర, బంజర ఎల్లాపూర్, కాలనీ గంగారం, రంగాపూర్ ఎస్సీ కాలనీ, వీరాపూర్, బీరెల్లి, ఆశన్నగూడ ఎల్లాపూర్, కామారం, అంకంపల్లి, కౌశెట్టివాయి, నర్సాపూర్(పి ఏ)కాటాపూర్, పంభాపూర్, దామరవాయి, భూపతిపూర్ గ్రామాలలో బుధవారం ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తనను ఆదరించి గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానని చెప్పారు. ప్రజలు, మహిళలు పూలతో, డప్పు, డోలు

▸ మిగతా2లో...



బీఆర్‌ఎస్‌లో

సమన్వయలోపం



'నన్నపనేని'కి తప్పని సమస్య

'తూర్పు'లో 'కొండా' గాలి వీచేనా..?

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ పోటీ నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. 2014లో ఇక్కడ టిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన కొండా సురేఖ తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి బస్వ రాజ్ సారయ్యను 55 వేల భారీ మెజార్టీతో ఓడించారు. అనంతరం 'కొండా' 2018 ఎన్నికల్లో పరకాలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తాజాగా వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీపడుతున్నారు. దీంతో 2014 నాటి భారీ మెజార్టీ సురేఖ సాధిస్తుందా ? లేదా ? అన్నది చర్చకు దారితీసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే బిఆర్‌ఎస్ అభ్యర్థి నన్నపనేని నరేందర్‌కు బిఆర్‌ఎస్‌లో అసంతృప్తి, కార్పొరేటర్లలో అసమ్మతి తీవ్రంగా వుంది. ఇప్పటికే కార్పొరేటర్‌తోపాటు పలువురు మాజీ కార్పొరేటర్లు బిఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో 'నన్నపనేని'కి అసమ్మతి బెడద శాపంగా మారింది. మరోవైపు ఈ నియోజకవర్గంలోని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మేయర్ గుండు సుధారాణితో అభ్యర్థికి సరైన సమన్వయం లేదు. ఇదంతా ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశమున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో బిఆర్‌ఎస్‌కు మరికొంత మంది కార్పొరేటర్లు రాజీనామా చేసే అవకాశముందని ప్రచారం జరగడం పార్టీ వర్గాలకు వణుకు

▸ మిగతా2లో...

గడీల పాలనకు పాతర వేయండి

- కేసీఆర్‌ను బొంద పెట్టండి
- జనగామ గడ్డ నుంచే కేసీఆర్ పతనం మొదలు
- టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

▸ మెయిన్‌లో...



పోరాటాల సీపీఐ(ఎం)ను గెలిపించాలి

- పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం నిరంతర ఉద్యమాలు
- అసెంబ్లీకి ప్రజా గొంతుకను పంపాలి
- జనగామ నియోజకవర్గ అభ్యర్థి మోకు కనకా రెడ్డి

▸ వివరాలు 2లో...



పరకాలను అభివృద్ధి చేసుకుందాం

- బీఆర్‌ఎస్ పరకాల నియోజకవర్గ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి

▸ వివరాలు 2లో...



అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గురువారం నవంబర్ 16, 2023 www.navatelangana.com

బరి నుండి తప్పుకున్న రెబల్స్

'పశ్చిమ'లో కాంగ్రెస్ రెబల్‌గా బరిలో నిలిచిన జంగా రాఘవరెడ్డి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. డోర్నకల్‌లో కాంగ్రెస్ రెబల్‌గా నామినేషన్ వేసిన నెహ్రూ నాయక్ సైతం తన నామినేషన్‌ను ఉపసంహరించుకో వడంతో ఆయా నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగింది. 'పశ్చిమ' నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ జంగా రాఘవరెడ్డి పార్టీ టికెట్ ఇవ్వకపోతే రెబల్‌గా రంగంలో వుంటానని స్వయంగా ప్రక టించిన విషయం విదితమే. పార్టీ టికెట్‌ను నాయిని రాజేం దర్‌రెడ్డికి ఖరారు చేశాక, 'జంగా', 'నాయిని'పై తీవ్ర ఆరోప ణలు చేశారు. దీంతో టిపిసిసి నాయకత్వం, ఎఐసిసి నాయ కత్వం ఏయే నియోజకవర్గాల్లో రెబల్స్ బెడద వుందో ఆయా నియోజకవర్గాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో రాజధానికి వారిని పిలిచి చర్చలు జరిపి వారిని శాంతింప చేసి, వారి రాజకీయ భవిష్యత్తుకు హామినివ్వడంతో వారు పోటీ నుండి తప్పుకున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది.

ఆర్ఎస్ ఎంట్రీతో తప్పుకున్న నెహ్రూనాయక్

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో మాజీ ఎంపి, కాంగ్రెస్ కురువృద్ధుడు రామసహాయం సురేందర్‌రెడ్డి (ఆర్ఎస్) ఎంట్రీ సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. డోర్న కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్‌నాశించి భంగ పడ్డ మాలోత్ నెహ్రూనాయక్ రెబల్‌గా పోటీకి దిగారు. దీంతో ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రామ చంద్రునాయక్ విజయం కోసం ఆర్ఎస్ రెబల్ అభ్యర్థి నెహ్రూనాయక్‌తో చర్చలు జరిపి ఆయన్ను శాంతింపచేసి స్వయంగా తీసుకువచ్చి నామినేషన్ ఉపసంహరించుకునేలా చేశారు. నియోజకవర్గ రాజకీయాల్లో ఎంట్రీ ఇవ్వడంతో బీఆర్ఎస్ వర్గాలకు షాక్‌నిచ్చింది.

తప్పుకున్న 'జంగా'..

కాంగ్రెస్ రెబల్‌గా నామినేషన్ వేసిన జంగా రాఘవరెడ్డి పోటీ నుండి తప్పుకున్నారు. టిపిసిసి, ఎఐసిసి నాయక త్వంతో 'జంగా'ను హైదరాబాద్‌కు పిలిపించుకొని ఆయన రాజకీయ భవిష్యత్తుకు హామినిచ్చినట్లు ప్రచారం జరిగింది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి 'నాయిని'కి మద్దతుగా 'జంగా' పోటీ నుండి తప్పుకున్నారని పార్టీలో ప్రచారం జరుగుతుంది. ఇదిలావుంటే మరోవైపు 'జంగా' కాంగ్రెస్‌కు రాజీనామా చేశారని, త్వరలోనే బీఆర్ఎస్‌లో చేరుతారనే ప్రచారం కూడా సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రచారం నేపథ్యం లో 'జంగా' కాంగ్రెస్ అధిష్టానం తనకు ఇచ్చిన హామి మేరకు పోటీ నుండి తప్పుకొని పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వనున్నట్లు ప్రకటించడం కొసమెరుపు. ఇదిలావుంటే హన్మకొండ డిసిసి అధ్యక్ష పదవిని 'జంగా'కు పార్టీ నాయకత్వం ఇచ్చే అవకాశమున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా 'పశ్చిమ', డోర్నకల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు 'రెబల్స్' బెడదను తప్పించడంలో పార్టీ నాయకత్వం విజయం సాధించింది.

సమన్వయలోపం

పుట్టిస్తుంది.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా సురేఖ ఈసారి భారీ మెజార్టీ సాధించాలనే దిశగా ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఒకవైపు సురేఖ, మరోవైపు ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, కూతురు సుస్మిత ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీకి వలసలు పెరిగాయి. బిఆర్ఎస్‌లో గత ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన నవీన్‌రాజ్‌తోపాటు, సీనియర్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్లు ఇటీవల టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్‌కు గట్టి దెబ్బ తగిలింది. ఈ షాక్ నుండి కోలుకునేలోపే బిఆర్ఎస్‌ను మరో దెబ్బ తీయడానికి 'కొండా' దంపతులు పక్కా స్కెచ్‌తో పావులు కదుపుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్‌లోనూ అసంతృప్తితో వున్న నేతలు లేకపోలేదు.

ముస్లిం మైనార్టీల అసంతృప్తి

సీనియర్ మైనార్టీ నేత అయూబ్ తదితర నేతలను 'కొండా' కలుపుకోకపోవడంపై ముస్లింమైనార్టీ నేతలు తీవ్ర అసంతృప్తితో వున్నారు. కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు ఓటేస్తున్న ముస్లిం మైనార్టీలను సంతృప్తి పరచడానికి కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ ఆ సామాజిక వర్గ నేతలతో సమన్వయం సాధించేలా చర్యలు తీసు కుంటే భారీ మెజార్టీ సాధించడానికి సానుకూల వాతా వరణం ఏర్పడుతుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయంలో టిపిసిసి, ఎఐసిసి నేతలు సైతం చొరవ తీసుకొని నియోజకవర్గంలో అన్ని సామాజికవర్గాల నేతల మధ్య సమన్వయం చేయాలని కోరుతున్నారు. గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను 'కొండా' దంపతులు పట్టించుకోలేదన్న అసంతృప్తి పార్టీ నేతల్లో వుంది. ఈ అసంతృప్తిని తొలగించాల్సిన బాధ్యత 'కొండా' దంప తులపై ఉంది. ఇవన్ని సమన్వయం చేసుకోగలిగితే 2014 ఎన్నికల నాటి మెజార్టీ పునరావృతమయ్యే అవకాశం లేకపోలేదని భావిస్తున్నారు.

బీఆర్ఎస్‌లో అసంతృప్తి, అసమ్మతి

నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ వ్యవహారశైలిపై గత కొంత కాలంగా బిఆర్ఎస్ కార్పొ రేటర్లకు, నేతలకు తీవ్ర అసంతృప్తి వుంది. ఈ క్రమంలో వారు జారిపోకుండా 'నన్నపనేని' రకరకాల హామీలిచ్చి, తాయిలాలిచ్చి కాపాడుతున్న కొద్ది రోజుల్లో కాంగ్రెస్‌లోకి భారీ వలసలుంటాయని ప్రచారం జరుగుతుంది. 'నన్న పనేని' నరేందర్ ఒంటెద్దు పోకడలతో సీనియర్ నేతలు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మేయర్ గుండు సుధారాణి సహకరించడం లేదని పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ మినహా 'నన్నపనేని'కి నియోజకవర్గంలో మద్దతు కరువైంది. ఈ నియోజకవర్గంలో సీనియర్ నేతలంతా ఇతర నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జిలుగా వ్యవహరిస్తుండ డంతో 'నన్నపనేని' ఒంటరిగానే ప్రచారం చేస్తున్నారు. ఈ ఒంటరి పోరాటం ఫలిస్తుందా ? లేక దెబ్బతీస్తుందో ? తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాగే కొనసాగితే 'తూర్పు'లో నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదు.

బలగాన్ని పెంచుకున్నా పరకాలను అభివృద్ధి చేసుకుందాం......: చల్లా

నవతెలంగాణ-గీసుగొండ

మీ కుటుంబంలో సభ్యునిగా తిరుగుతూ మీ అండతో ఒక బలగాన్ని తయారు చేసుకున్నానని, మన ఈ బలగమే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.మండలంలోని చంద్రయ్య పల్లి మను గొండ,రాంపురం కొనయమాకుల ,గీసుకొండ,ఊకల్ , మరియాపురం చల్లా ప్రచారం నిర్వహించారు, ఆయా గ్రామాల్లో ఆడపడుచులు బతు కమ్మలతో కోలాటాలతో చల్లాకు ఘనంగా ఆహ్వానం పలికారు. చల్లా మాట్లాడుతూ స్థానికేతరుడైన రేవూరికి పరకాలలో అవకాశం ఇవ్వద్దని ప్రజలను కోరారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు అందుతున్నాయని అన్నారు. మూడోసారి కూడా ఆశీర్వదించి బీఆర్ఎస్ గెలుపుకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏ ఊరికి మండలంలో ఎక్కడ ఏ ఊర్లో ఉన్నాయో తెలియదని అలాంటి వ్యక్తికి గుణపాఠం చెప్పాలని కోరారు. జన్ దన్ ఖాతాలు తెరవండి ఆ ఖాతాల్లో పదిహేను లక్షలు వేస్తానని మాట ఇచ్చి తప్పిన బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. కాంగ్రెస్ బీజేపీ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. టెక్స్‌టైల్ పార్కులోని కిటెక్స్ కంపెనీలో పరకాల యువకులకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్ కుమార్, జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, వైస్ఎంపీపీ రడం శ్రావ్యభరత్ కుమార్, మండల మహిళ అధ్యక్షురాలు కొండ రాధ,మండల నాయకులు అంకతి నాగేశ్వర రావు, కొల్లుల కట్టయ్య,గోనె మల్లారెడ్డి,చల్లా వేణుగోపాల్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు శిరీసే శ్రీకాంత్, సల్ల రాజ్ కుమార్, దళితబంధు అధ్యక్షుడు కోట ప్రమోద్, యూత్ నాయకులు, నమిండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల సీపీఐ(ఎం)ను గెలిపించాలి

జనగామ నియోజకవర్గ అభ్యర్థి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

నిత్యం ఇల్లు లేని నిరుపేదల కోసం ఇళ్ల స్థలాల కోసం భూ పోరా టాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం)ను గెలిపించాలని జనగామ నియోజ కవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి మోకు కనకారెడ్డి కోరారు. బచ్చన్నపేట మం డలంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలం లోని సాల్వాపూర్, లింగంపల్లి, పడమటి కేశవపురం, ఇటుకలపల్లి, బచ్చన్నపేట, గోపాల్‌నగర్ గ్రామాల్లో మోకు కనకారెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడారు. గతంలో గెలిచిన ఎమ్మెల్యేలు జనగామ నియో జకవర్గాన్ని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాద గిరి రెడ్డి జనగామ ప్రాంతంలో భూ కబ్జాలు చేస్తూ పేదల భూములను ఆక్రమిస్తూ పేరు తెచ్చుకున్నారన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అభ్యర్థి కోట్లకు పడగలెత్తి కోట్ల రూపాయలను కుమ్మరించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజాధనాన్ని లూటి చేస్తున్నదని విమర్శించారు.మళ్లీ అధికారంలోకి రావడం కోసం అనేక వాగ్దానాలు చేసి ప్రజల్ని అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ని యోజకవర్గంలో బీఆర్ఎస్ కాంగ్రెస్, బీజేపీల నుండి పోటీ చేస్తు న్నవారు ఎవరూ జనగామ నియోజకవర్గ సమస్యలపై పోరాడిన వారు కాదని అనారు. వారికి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్‌లో ఇండ్ల నిర్మాణం పూర్తైనా అర్హులకు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం చేర్యాల డివిజన్ కావాలని ఉద్యమాలు నిర్మించింది సీపీఎం అన్నారు. సీపీఎంను గెలిపించి శాసనసభకు ప్రశ్నించే గొంతుకను పంపించాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కమిటీ సభ్యులు బండకింది బాల్‌నారా యణ, రామగళ్ళ అశోక్, అన్నాబోయిన రాజు, తాడూరి వెంకటవ్వ, పొన్నాల రాజవ్వ, అన్న బోయిన రాములు, చొక్కాం సులోచన, బుర్రి సుధాకర్, తాడెం రాములు బలేనంగాల బాలరాములు, కంత్రి ఐలయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి



వాయిద్యాలతో, నత్యాలతో బతుకమ్మలతో ప్రజలు సీతక్కకు మంగళారతులు ఇచ్చారు. బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల జరిగిన ప్రచారంలో డాక్టర్ సీతక్క మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని అన్ని వర్గాలకు మేలు జరుగుతుం దన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన సాగిం చిన కేసీఆర్ సర్కార్ పై ప్రజల విశ్వాసం సన్నగిల్లిందని ఎన్నికల్లో బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం తప్పదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ జైత్రయాత్ర మొదలైందని, కాంగ్రెస్ నాయకులు ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడు తున్నారన్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండలాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని, కాకుండా ఇంకా కొన్ని హామీలు ఇచ్చి తుంగలో తొక్కారని ఇప్పటివరకు మండ లానికి వచ్చిన దాఖలాలు లేవన్నారు. బీఆర్ఎస్ పార్టీ మంత్రులు, నాయకులు హామీలన్నీ మాటలకే తప్ప, అభివృద్ధి మాత్రం శూన్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతు భరోసా ద్వారా రెండు లక్షల రైతు రుణమాఫీ ప్రతి ఏటా పట్టదారులకు 10,000 రూ పాయలు కౌలు రైతులకు ?12,000 జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి వ్యవ సాయాన్ని పండుగలా చేస్తామని అన్నారు. మహిళలకు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500 రూపాయలు అందిస్తామని, వద్దులకు ఒంటరి మహిళలకు వితంతులకు వికలాంగులకు బీడీ కార్మికులకు 4000 రూపాయల పెన్షన్ అందిస్తామన్నారు. విద్యార్థులకు 5 లక్షల ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తామని, పది లక్షల రూపాయల ఉచిత వైద్య సహాయం అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, జిల్లా నాయకులు అర్రెం లచ్చు పటేల్, మాజీ కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు ముజాఫర్ హుస్సేన్, ముత్తినేని లక్ష్మయ్య, సర్పంచ్ లు ఇర్పు సునీల్ దొర, ఎల్లబోయిన జానకి రాంబాబు, నరసింహ స్వామి, ఇర్పు అశ్విని సూర్యనారాయణ, నాయకులు భాగే నరసింహులు, బెజ్జూరు శ్రీనివాస్, బడే రాంబాబు, గొరబోయిన బిక్షపతి, సూరబాక బిక్షపతి, బెల్లంకొండ రాజు, మద్దూరు రాజు, కోడి సతీష్, పల్నాటి సత్యం, దన్నూరి కొమురయ్య, కల్తీ లలితా నారాయణ, నాలి కన్నయ్య, మద్దూరు రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మహిళలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా

సాధారణ ఎన్నికల పరిశీలకులు నవీన్ బన్సల్

నవతెలంగాణ - ములుగు


జిల్లాలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరి గేలా ఎన్నికల టీములు చర్యలు తీసుకోవాలని ములుగు అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు నవీన్ బన్సల్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్లో ఎన్నికల పోలీస్ పర్యవేక్షకులు అంజన్ చక్రబోర్తి, ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్ పి గౌస్ ఆలం ల తో కలసి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వివిధ నోడల్ అధికారు లతో ఎన్నికల నిర్వహణపై ఎన్నికల సాధారణ పరిశీలకులు నవీన్ బన్సల్ సమావేశం నిర్వహించారు. ములుగు నియోజ కవర్గం ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా అన్ని నోడల్ టీం సభ్యులు ఎన్నికల నిబంధనల ప్రకారం పనిచేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు, ఈవీఎం విని యోగంపై ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తప్పనిసరిగా దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా,1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని అన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు జిల్లాలో నిర్దేశించిన రేట్ చార్ట్ ప్రకారం నమోదు చేస్తామన్నారు. ములుగు నియోజకవర్గ ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులు 8500275774, 8500275692, 8712670126 ఫిర్యాదు చేయొచ్చని అన్నారు. అనంతరం కలెక్టరేట్లోని ఈవీఎం గోదాం, కౌంటింగ్ హాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు డి వేణుగోపాల్, అర్బిట సత్యపాల్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ సదానందం, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు సీఎం పెద్దపీట..

పలికారు. ఈ సమావేశంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషాదేవి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బక్క నాగరాజు యాదవ్, పండుగ నారాయణ యాదవ్, జిల్లా నాయకులు డాక్టర్ కల్వల్ బిక్షపతి, మాజీ ఎంపీపీ గొర్రె ఎల్లయ్య యాదవ్, పండుగ ఈదయ్య యాదవ్, చిలువేరు పెంటయ్య, సలేంద్ర సోమన్న, కత్తుల బిక్షపతి, సలేంద్ర శ్రీనివాస్, బెల్లి యుగంధర్, నీలారపు వెంకన్న, కాసాని ఎర్రయ్య, సుడిగాల హనుమంతు, బత్తిని యాకయ్య, వల్లపు మల్లయ్య, బొమ్మెరబోయిన రాజు, రాసాల సమ్మయ్య, బండి రాజబాబు చిన్నాల లక్ష్మీనారాయణ, మేకల రమేష్, రమేష్ జిట్టబోయిన రమేష్, నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కావాలా.... కాంగ్రెస్ కావాలా : పల్లా

జనగామ: 24 గంటలు కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా మూడు గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా ప్రజలు ఆలోచిం చుకోవాలని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు. చేర్యాల మండల పరిధి రాంపూర్, ఆకునూరు, కాశ గుడిసెలు, కొత్త దొమ్మాట, చుం చనకోట, వీరన్నపేట గ్రామాలలో బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనం తరం పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాలలో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఊసర వెల్లి లాగ పూటకో పార్టీ మారుస్తున్నాడని, లోకల్, నాన్ లోకల్ అంటూ విబేధాలు సృష్టిస్తున్నాడని అన్నారు.



నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే నాయకునికే పట్టాం కట్టాలని కోరారు. సీఎం కేసీఆర్ మేనిఫెస్టో వంద శాతం అమలు చేస్తామని, తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు మండల శ్రీరాములు, జల్లి సిద్దయ్య, ఉల్లెంగల ఏకానందం, ఎంపీపీ కర్ణాకర్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, సర్పంచ్ లు దినేష్, రేఖ, సొంటి రెక్కల బిక్షపతి పాల్గొన్నారు.

17న నర్సంపేటకు రాహుల్ రాక



నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 17న ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ నర్సంపేట పర్యటన ఖరారైంది. బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి, నాయకులు వరంగల్ రోడ్డులోని సేయింట్ మేరీస్కూల్ ఎదురుగా హెలిప్యాడ్ ఏర్పాటు ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి రాహుల్ గాంధీ వస్తున్నారని వరంగల్‌రోడ్డు నుంచి మేయిన్ రోడ్డు మీదిగా రోడ్ షోగా చేరుకొని అంబేద్కర్ సెంటర్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. వేలాదిగా కదిలొచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తక్కెళ్లపెల్లి రవీందర్ రావు, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్ తదితరులు పాల్గొన్నారు. భద్రత ఏర్పాట్ల వ్యవహారాన్ని ఏసీపీ తిరుమల్, సీఐ రవి కుమార్ పరిశీలించారు.

నాణ్యమైన ధాన్యాన్నే కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

నాణ్యతా ప్రమాణాలు పాటించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి తిరునగరి ప్రశాంత్ కుమార్ తెలిపారు. మండలంలోని మాల్యతండా, చౌటపల్లి, టి.సోమారం, రావూర్, అన్నారం షరీఫ్, దౌలత్ నగర్, కల్లెడలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించిన ద్యాన్యన్ని కొనుగోలు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు చేసిన 72 గంటల లోపు రైతు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఎ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, కామన్ గ్రేడ్‌ధాన్యానికి రూ.2183 ప్రభుత్వ మద్దతు ధర ఉందని తెలిపారు. కొనుగోలు కేంద్రం లో రైతులకు నీడ,నీటి వసతి, కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపి ఏపిఎం తోటకూరి కృష్ణమూర్తి, వివిధ గ్రామాల విఓ అధ్యక్షులు, సీసీలు వర్కాల సుధాకర్, కాంతయ్య, రవీందర్ రాజు, రమాదేవి, విఓఏలు, రైతులు పాల్గొన్నారు.

ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గ శాసనసభ స్థానానికి నామినేషన్ వేసిన స్వతంత్ర అభ్యర్థి ఆడెపు నగేష్, రాజనాల శ్రీహరిలు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. తూర్పులో మొత్తం 31 నామినేషన్లు ఆమోదం పొందగా ఇద్దరి ఉపసంహరణతో మొత్తం 29మంది బరిలో నిలిచినట్లు ఆర్‌వో షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు.

పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కొరకు బీసీ విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

2023-24 విద్యా సంవత్సరానికిగాను పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కొరకు ఈ-పాస్ వెబ్‌సైట్ **https://telanganaepass.cgg.gov.in** నందు జిల్లాలోని బీసీ, ఈబీసీ విద్యార్థులు నమోదు చేసుకోవాలని జిల్లా అభివృద్ధి అధికారిణి ఎ.పుష్పలత బుధవారం తెలిపారు. అర్హతలను బట్టి పోస్టుమెట్రిక్ కోర్సులు చదువుతు న్న ఫ్రెష్, రెన్యువల్ అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు తమ వివరములు ఈ-పాస్ వెబ్‌సైట్‌నందు ఉపకార వేతనములు మంజూరి నిమిత్తం నమోదు చేసుకొనుటకు ఈ ఏడాది డిసెంబర్ 31 లోపు అవకాశం కల్పించనైనదని తెలిపారు. సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులు, యాజమాన్యం వారికి, మీరు మీ విద్యాసంస్థల్లో చదువుతున్న అర్హత కలిగిన ఫ్రెష్, రెన్యువల్ విద్యార్థిని, విద్యార్థుల వివరాలు ఈ-పాస్ వెబ్ సైట్ నందుసత్వరమే నమోదు చేయించగలరని, అర్హత కలిగిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులను ఈ పాస్ వెబ్ సైట్ నందు నమోదు చేయించే పూర్తి భాద్యత సంబంధిత కళాశాలల యాజమాన్యం దేనని సూచించారు.

అన్ని పత్రాలు జతపరిచి హార్డ్ కాపీలు బైండింగ్ రూపంలో ప్రభుత్వం, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం వెంటనే జిల్లా బీసీ అభివద్ధి అధికారి కార్యాలయం, వరంగల్ జిల్లా కార్యాలయం నందు ఉపకార వేతనము మంజూరు కోసం సమర్పించవలెనని ఆమె పేర్కొన్నారు.

ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

- **కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్‌కుమార్**



నవతెలంగాణ-వరంగల్

ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు రాజేష్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని సీకేఎం ఆసుపత్రివద్ద, పోచమ్మ మైదానంలో ఆస్మికంగా సందర్శించి ఫ్లైయింగ్ స్క్వాడ్ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ ఎంసీసీని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించుటకు గట్టి నిఘా పెట్టాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బందాలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిబద్ధతతో ఎన్నికల విధులను నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కగా పాటించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిం చాలని, డబ్బు, మద్యం ఇతరవస్తువులపంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం ఎన్నికల బందోబస్తు నిమిత్తం ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లో ఉన్న కేంద్ర బలగాలను రాజేష్‌కుమార్ కలసి విధుల గురించి ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ బోనాల కిషన్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అజిత్‌రెడ్డి, లైజన్ ఆఫీసర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో ప్రతీ ఎకరం సస్యశ్యామలం చేస్తా

- **ఎన్నికల ప్రచారంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి**



నవతెలంగాణ-నర్సంపేట

గోదావరి జలాలతో ప్రతి ఎకరం సశ్యశామలం చేసే బాధ్యత తాను తీసుకుంటాను..కాంగ్రెస్‌ను నమ్మితే నియోజకవర్గం అధో:గతి పాలు కాకతప్పదని ఎమ్మెల్యే, బీ ఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాగుర్లపల్లె, మాధన్నపేట, భోజ్య నాయక్‌తండా, భాంజీపేట,చంద్రయ్యపల్లె,రాజేశ్వరా వుపల్లె, దాసరిపల్లె, కమ్మపెల్లి, పర్శనాయక్ తండా, రాజ ఎల్లె, ముగ్ధుంపురం గ్రామాల్లో పెద్ది ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాధన్నపేట మినీట్యాంకు సంకల్పానికి తనపై పోటి చేసే ప్రత్యర్ధి కాంట్రాక్టర్ పనులు దక్కించుకొని పనులుచేయకుండా గండికొట్టాడని ఆరోపించారు. మినీ ట్యాంకు బండ్ అభివృద్ధిని అడ్డుకున్న నాయ కుడికి ఈఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్‌కి వా రెంటే లేదని ఇక గ్యారెంటీ ఎక్కడిదని ఎద్దేవజేశారు. గ్యారెంటీ పథకాల పేరు చెబుతూ ఓట్లేంచుకొనేందుకు ప్రయత్నిస్తుందని నమ్మితే ఆగమైనట్టేననీ విమర్శించారు. మాధన్నపేట చెరువులోకి గోదావరి నీళ్లను తీసుకొచ్చా మని గుర్తు చేశారు.గోదావరి జలాలను రంగయ్యచెరువులోకి తీసుకొచ్చి నింపామని ఆయకట్టు కాల్వల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. నిర్దేశించిన ఆయకట్టంతటికి సాగు నీరు అందిస్తామన్నారు. నర్సంపేట నుంచి నల్లబెల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 42 కోట్లను మంజూరు చేయించామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రతిఇంటా సంక్షేమ పథకాలను అందించామన్నారు. తండాలలో బీటీ, సీసీ రోడ్లను వేసి మౌళిక సౌకర్యాలను కల్పించామని తెలిపారు. అభివృద్ధి పట్ల ప్రజలు ఆకర్షితులై తనకు వస్తున్న ఆదరణ చూసి జయించలేక ఆరెండు పార్టీలకు చెందిన వారు ఒక్కటైయ్యారన్నారు. ఆ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు గెలిచిన తర్వాత ఊర్లకు వచ్చిన పాపానపోలేదన్నారు. నిత్యం ప్రజల వెంటే ఉంటూ ఐదేండ్ల పాటు కష్ట సు ఖాల్లో పాలుపంచుకొన్న తనకు కాంట్రాక్టులు, కమీషన్ లు తెలియదని, సేవకుడిగా ఆశీర్వదించి అభివృద్ధికి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతె కలమ్మ పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ కోమండ్ల జయమ్మ జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నామాల సత్యనారాయణ, మచ్చిక నర్సయ్య, ఊడ్గుల రాంబాబు, సర్పంచ్‌లు మొలుగూరి చంద్రమౌళి, అజ్మీర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా.. సబ్బండ వర్గాలకు అండ : యశస్వినిరెడ్డి





నవతెలంగాణ-రాయపర్తి

అతి చేరువలో ఉన్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి గెలిపిస్తే కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు అండగా నిలుస్తుందని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి ఉపోద్ఘాటించారు. గురువారం మండలంలోని వెంకటేశ్వరపల్లి, జయరాం తండా, బాలు నాయక్ తండా, సన్నూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించగా మహిళలు బతుకమ్మలతో, కోలాట ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు. కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు, పార్లమెంట్ ఇంచార్జ్ శోభారాణి ముఖ్య అతిథులుగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి అని విన్నవించారు. ఎల్లకాలం మీ మధ్యలో ఉంటూ ప్రజాసేవ చేయడానికి కంకణ బద్ధులయ్యామని తెలిపారు. చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీఇచ్చారు. ప్రతి పల్లెను, తండాలను అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు 15రోజులు తనకోసం కష్టపడితే 5 సంవత్సరాలు అహర్నిశలు మీకోసం కష్టపడతానని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే తొమ్మిదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకుంన్నారని, పూర్తిగా అవినీతి మయం చేశారన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే పేదలకు న్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాలు గడపగడపకు చేరేలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజలు, రైతుల సంక్షేమమే అజెండాగా ఉందని తెలిపారు. ఈ మేనిఫెస్టోతో ఇతర పార్టీల నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యిందని పేర్కొన్నారు. గతంలో దశాబ్దాలుగా ఉండి ఏ పాలకుడు చేయని విధంగా నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తా అన్నారు. సొంతంగా చేసిన అభివృద్ధి పనులతో ఇప్పటికే విజయావకాశాలు మెండుగా ఉన్నాయని.. మేనిఫెస్టోతో ప్రజలకు మరింత నమ్మకంఏర్పడి విజ యావకాశాలు రెట్టింపు అవుతున్నాయని ఆశాభావం వ్యక్తంచేశారు. కొత్తహామీలు అన్ని వర్గాల ప్రజలకు మేలుజరుగుతుంది అన్నారు. ఈ పథకాలు పేదల ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయి అని వ్యాఖ్యానించారు. సబ్బండ వర్గాలను సంతోషపెట్టేలా ఈపథకాలు ఉన్నాయి అని బీఆర్ఎస్ పథకాలను ప్రజలు విశ్వసించడం లేదని ఇప్పటికే తేటతెల్లమైందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలుసిద్ధంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ అమ్యానాయక్, నాయకులు కాకిరాల హరి ప్రసాద్, కుందూరు గోపాల్‌రెడ్డి, పెద్దగాని సోమయ్య, సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకన్న, కుందూరు విక్రంరెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, చినపాక ఎల్లయ్య, భూక్య సమ్మయ్య, మహిళ అధ్యక్షురాలు మునిత, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

17 నుండి స్వీప్ కప్ క్రికెట్ టోర్నమెంట్-2023



నవతెలంగాణ-హన్మకొండ

స్వీప్‌కప్ క్రికెట్ టోర్నమెంట్ జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియం ఈ నెల 17,18,19 తేదీల్లో నిర్వహిస్తున్నామని హనుమకొండ జిల్లా అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తెలిపారు. బుధవారం స్వీప్ కప్ నేపథ్యంలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువ ఓటర్లు ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే వారు మహమ్మద్ అఫ్జల్ క్రికెట్ కోచ్‌ను సెల్ 9010002889లో సంప్రదించాలన్నారు. ఇండోర్ స్టేడియంలో ఈనెల 16 సాయంత్రం 4 గంటల లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, పరిశ్రమల శాఖ జీఎం హరిప్రసాద్, యూత్ క్రీడల అధికారి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమం మరిచిన పార్టీలను ఓడిద్దాం

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-హన్మకొండ

దళితుల సంక్షేమం, అభివద్ధి రక్షణలకు ఎన్నికల హమీలలో మరిచిన పార్టీలను ఓడించాలని రాష్ట్రంలో దళితుల స్థితిగతుల ఆధ్యాయనానికి ఎస్సీ కమీషన్ వేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్ చేశారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు డిబిఎఫ్ రూపొందించిన దళిత్ మేనిపెస్టోను బుధవారం హనుమకొండలో శంకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తరతరాలుగా అంటరానితనం కుల వివక్ష , అణచివేత, దోపిడి, పీడన లకు గురవుతు నాణ్యమైన విద్య, ఉద్యోగం, వైద్యానికి, భూమి, ఉపాధి, సంపదకు, రాజకీయ ప్రాతినిధ్యానికి దూరంగా నెట్టివేయబడ్డ దళితుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణలకు సమగ్ర అబివృద్ధికి కట్టుబడి వుంటూ దళిత సాధికారతకు సాధించేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిపెస్టో లలో హమీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మెన్ డాక్టర్ మంద వీరస్వామి, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు చుంచు రాజేందర్, పులి కల్పన, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, రాజు, కిరణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

- మడికొండ డంపింగ్‌యార్డు పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తాం
- బీఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్



నవతెలంగాణ-కాజీపేట

రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని, బూటకపు ఎన్‌కౌంటర్లు చేసిన వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని,బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పేదప్రజలకు గొప్పవరమని వర్ధన్నపేట నియోజకవ ర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రేటర్ వరంగల్ 64, 46 డివిజన్ టేకులగూడెం, మడికొండ గ్రామాల్లోని పలు కాలనీల్లో నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి బిఅర్ఎస్ పార్టీ అరూరి గడపగడపకు తిరుగుతూ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు కార్యకర్తలు డప్పుచప్పుళ్ల కోలాటాలతో బతుకమ్మలతో పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందు కనబడుతుందని, తెలంగాణ రాష్ట్రం సీఎం కేసిఆర్ పాలనలో సుభీక్షంగా ఉందన్నారు. మాయ మాటలు చెప్పే ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున వేల కోట్లు సంపాదించి అడ్డదారిలో బి ఫామ్ తెచ్చుకున్న అభ్యర్థి తమను జైలుకు పంపిస్తాఅంటున్నాడని ఎందుకు పంపిస్తారనేది ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. నియోజకవర్గంలో రూ.4354 కోట్లతో జరిగిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించినందుకు, ప్రతి గడపకు సంక్షేమ పథకాన్ని, కరోనా సమయంలో నియోజకవర్గ లో అందరికి అందుబాటులో ఉండి సేవలు అందించినందుకు, తమ తండ్రి పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం చేసినందుకు తనను జైలుకు పంపిస్తాను అనేది ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అతని సర్వీసులో పలువురు పై పెట్టిన అక్రమ కేసులు గుర్తుకువచ్చి రిటైర్ అయ్యాక కేసులు పెడతానని కలవరిస్తున్నాడని, ఇతరులపై బురదజల్లే రాజకీయం చేయాలనుకుంటున్నారని, కనీసం రాజకీయ అవగాహన లేని వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థిఅన్నారు. అడ్డదారిలో వచ్చి టికెట్ తెచ్చుకున్నాడని సొంత పార్టీ వారే విమర్శిస్తుంటే దానిని పక్కదోవ పట్టించేందుకు తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, 14నెలలు నిజామాబాద్‌లో అతను చేసిన అక్రమాలు ఎన్నో ఉన్నాయి అన్నారు. 317 జీవోలో వచ్చిన వారికి పోస్టింగుల పేరిట చేసిన వసూళ్ల సంగతి ప్రజలకు తెలుసుఅన్నారు.

బూటకపు ఎన్‌కౌంటర్లు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెట్టిన వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థనీ, జరగనున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోంది, మడికొండ గ్రామ ప్రజల డంపింగ్ యార్డ్ సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని, జపాన్ కంపెనీతో ఒప్పందం జరిగిందని అతిత్వరలో పూర్తిస్థాయి ప్రక్షాళన జరుగుతుందన్నారు.కాంగ్రెస్ నాయకుల అసత్యపు ఆరోపణలు విని ప్రజలు ఆగం కావద్దని, ఆగమైతే గోస పడాల్సి వస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి భరోసాగా నిలిచే సీఎం కేసీఆర్ ని మూడో సారి సీఎంగా, మారో సారి తను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు జిల్లా అధ్యక్షులు లలితాయాదవ్,డివిజన్ కార్పొరేటర్లు రాధిక రెడ్డి, సరోజన కరుణాకర్, డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ , వినోద్ కుమార్, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, నాయకులు కుందురి రాజేష్‌రెడ్డి, రాజేందర్, యాదగిరి, ఉపేందర్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ అండదండలతో బోర్ బ్లాస్టింగులు

- కొత్తగట్టు స్టోన్ క్రష్షర్లను మూసి వేయాలని డిమాండ్
- తహశీల్దార్, సీఐలకు గ్రామస్తుల ఫిర్యాదు





నవతెలంగాణ-ఆత్మకూర్

కొత్తగట్టు గ్రామాన్ని ఆనుకొని ఉన్నగుట్టలకు అధికారపార్టీ అండదం డలతో స్టోన్ క్రషర్ల యజమానులు బోర్ బ్లాస్టింగ్‌లు పెట్టి పేల్చడంతో గృ హాలు దెబ్బతింటుండడం, అనారోగ్యాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన గీతాకార్మికులు తహశీల్దార్, సిఐలకు స్టోన్ క్రషర్లు మూసివేయాలని ఫిర్యాదు చేశారు. అధికారపార్టీ అండదండలతో శ్రీసాయిరాం, శ్రీలక్ష్మి, వెంకటేశ్వర, స్పార్క్ ఇన్ ప్రో, వాసుదేవ,మైపాల్ స్టోన్ క్రషర్లు ఇష్టారాజ్యంగా బోర్ బ్లాస్టింగ్ చేయడం వల్ల గహాలకు బీటలు వాడడంతో పాటు ప్రజలు అనారోగ్యం గురవుతున్నారు. స్టోన్ క్రషర్ల దుమ్ము, దూళి ఈత చెట్ల మీద పారి ఎండిపోతున్నాయని గీతా కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తాటి చెట్లనే జీవనాధారంగా చేసుకుని 50 కుటుంబాలు జీవిస్తున్నామని వాటి వల్ల మాకు జీవనోపాధి లేకుండా పోతుందని అన్నారు.జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ అధికారులు వెంటనే చొరవచూపి వాటిని మూసివేసి మాకు రక్షణ కల్పించాలని కోరారు. లేనిపక్షంలో కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ రహదారిపై ఆందోళన చేస్తామని గౌడ సంఘం ప్రతినిధి పాలకుర్తి మల్లయ్య హెచ్చరించారు.

ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయం

- కర్ణాటకలో ఐదు గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నాం
- తెలంగాణలో 6 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం
- కర్ణాటక రాష్ట్ర హెల్త్ మినిస్టర్ డాక్టర్ దీపక్ గుండురావు



నవతెలంగాణ-శాయంపేట

దేశంలోని తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, రాజస్థాన్, మిజోరామ్ రాష్ట్రాలలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టడం ఖాయమ ని కర్ణాటక రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ దీపక్ గుండురావు అన్నారు. మండలంలోని సూర్యానాయక్ తండా, కొప్పుల గ్రామాల్లో బుధవారం రాత్రి భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు నిర్వహించిన ప్రచారంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని కార్నర్ సమావేశంలో మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గంలో జిఎస్ఆర్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత ఆరు నెలల క్రితం కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అక్కడి ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని మట్టికరిపించారని గుర్తుచేశారు.

అసెంబ్లీ ఎన్నికలలో ప్రకటించిన ఐదు గ్యారంటీ పథకాలను అధికారం చేపట్టగానే మంత్రివర్గ సమావేశంలో సీఎం సీతారామయ్య ఆమోదించి అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ప్రతి కుటుంబానికి రూ.2వేలు బ్యాంకు ఖాతాల్లో జమ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 10 కిలోల ఉచిత బియ్యం పంపిణీ, నిరుద్యోగ యువకులకు యువ నిధి ద్వారా ఆదుకుంటున్నట్లు తెలిపారు. రూ.25 వేల కోట్ల నిధులతో ఐదు గ్యారెంటీ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జి ఎస్ ఆర్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రచార కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి శోభారాణి, గాజర్ల అశోక్, వైయస్సార్ టిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, మండల నాయకులు దూదిపాల బుచ్చిరెడ్డి, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, చల్లా చక్రపాణి, దుబాసి కష్ణమూర్తి, డీటీ రెడ్డి, చిందం రవి, పోతు కష్ణమూర్తి, మారపల్లి బుజ్జన్న, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 30 వరకు ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు గడువు

నవతెలంగాణ-శాయంపేట

టెన్త్, ఇంటర్ కోర్సుల్లో ఓపెన్ ప్రవేశాల అడ్మిషన్ పొందేందుకు ఈనెల 30వరకు గడువు పొడిగించినట్లు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 వరకు గడువు ఉండగా,అభ్యర్థులకు మరోఅవకాశం కల్పించినట్లుతెలిపారు. **https// www. telanganaopenschool.org** వెబ్‌సైట్‌ను సంప్రదించి అడ్మిషన్ పొందాలని ఆమె తెలిపారు.

మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

ప్రతిపక్షాల మాటలు నీటిమూటలే : కెప్టెన్ లక్ష్మీకాంతరావు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అధికారం కోసం ప్రతిపక్షాలు అబద్ధపు హామీల్ని ఇచ్చి ప్రజల్ని నమ్మించాలని చూస్తున్నాయని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని, కొత్త రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో, నడిపిన ఘనత సిఎం కేసీఆర్‌దేనని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మికాంతరావు అన్నారు. బుధవారం ఎల్కతుర్తి మండలం దామెర, దండేపల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పనిచేస్తోందని, దేశంలోనే ఎక్కడ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. ఈ అభివద్ధి ఇలాగె కొనసాగాలంటే.. మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని అన్నారు.



ఈ సందర్భంగా ఉద్యమ జ్ఞాపకాలను కార్యకర్తలు నెమరువేసుకున్నారు. ఎన్నికల విషయమై బీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కారు గుర్తు ఈవిఎంలో ఎక్కడ ఉందో ఎలా ఓట్లు వేయాలో చెప్పాలని కోరారు. వద్దులు, వికలాంగులను పోలింగు బూత్‌ల వరకు తీసుకువెళ్లి ఓట్లు వేయించాలని కోరారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలు ఎప్పటికప్పుడు ఖండించాలని కోరారు.

ఈ సమావేశాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ ఎం.సుధీర్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్, తంగెడ నగేష్, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, పుట్ట మధు, ఎంపీటీసీ రజని, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, పోరెడ్డి రవీందర్ రెడ్డి, తంగెడ మహేందర్, మల్లయ్య, పిట్టల మహేందర్, సాతూరి వెంకన్న, చిట్టి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కోతుల బెడద నుండి ప్రజలకు విముక్తి కలిగిస్తున్న ఏల సుందర్

నవతెలంగాణ-దేవరుప్పుల

కోతుల భాదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి రాగానే విషయాన్ని మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఏల సుందర్‌కు తెలిపి కోతుల బెడద నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని ఆదేశించారు. వెంటనే కోతులను పట్టే ప్రత్యేక టీమ్ లను పిలిపించి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పాలకుర్తి, కొడకండ్ల మండలాలలో కూడా కోతులను పట్టించే కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగి స్తున్నారు. బుధవారం మండ లంలోని మన్ పహడ్ గ్రామంలో కోతులను పట్టే బోను ఏర్పాటు చేయించి ఒక్క రోజే దాదాపు 160 కోతులను పట్టించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి వచ్చిన గ్రామ సర్పంచ్ వర్రె మధు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగు వీరస్వామి, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, మల్లేష్ నాయకులు ఉప్పుల సామ్రాట్, జోగు ప్రదీప్ గ్రామస్తులు పాల్గొన్నారు.





కడియంను భారీ మెజారిటీతో గెలిపిద్దాం

శివునిపల్లి ఎంపిటిసి బూర్ల లతా శంకర్

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

కడియంను భారీ మెజారిటీతో గెలిపిద్దామని మండలంలోని శివునిపల్లి ఎంపిటిసి బూర్ల లతా శంకర్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం గడపకు, గడపకు ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యపడుతుందని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే మరింత అభివద్ధి జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పార్శి రంగన్న, అభ్యుదయ సంఘం నాయకులు పోశాల క్రిష్ణ, డైరెక్టర్లు తోట సత్యం, చిగురు సరిత, మాజీ ఎంపిటిసి గుర్రం ఫాతి కుమార్, గుర్రం శ్రీను, కడియం యువసేన నాయకులు బూర్ల రాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలను మోసం చేసేందుకే

మంత్రి ఎర్రబెల్లి ప్రజా ఆశీర్వాద సభ

నవతెలంగాణ-పాలకుర్తి



మరోసారి గొల్ల కురుమలను మోసం చేసేందుకే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి మండల కేంద్రంలో గొల్ల కురుమల ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారని ఆ సంఘం నాయకులు చిలువేరు కష్ణమూర్తి, బైకాని ఐలేష్ యాదవ్, మజ్జిగ శ్రీశైలం విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గొల్ల కురుమల సహకారం బిఆర్ఎస్ పార్టీకి, దయాకర్ రావుకు లేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్టే గొల్ల కురుమలను కూడా దయాకర్ రావు మోసం చేసాడని, ఒక్కొక్కరితో వేల రూపాయల డీడీలు కట్టించి ఇప్పటివరకు గోర్లు ఇవ్వకుండా మోసం చేసాడని ఆరోపించారు. గొల్ల కురుమ సామాజికవర్గ ప్రజలందరూ బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సంగి వెంకన్న, సలేంద్ర వెంకన్న, మాజీ సర్పంచ్ మజ్జిగ శ్రీశైలం ,మోహన్ రాజ్,కొమురయ్య ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



జనగామలో నిర్వహించిన రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు గ్రామాల నుండి ప్రజలు తండోప తండాలుగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జంగిడి విద్యానాథ్ మాట్లాడుతూ ఈసారి కాంగ్రెస్ అధికారం లోకి రావడం ఖాయమని ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. మండల కేంద్రంలో నల్లగొని బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పడమటికేశవపూర్ సర్పంచ్ గిద్దల రమేష్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తండాల్లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని ధరావత్ తండాలో బుధవారం ఇంటింటికి ప్రచారం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎర్రబెల్లి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ఇంచార్జీ కొత్త జలంధర్ రెడ్డి అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవానాయక్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కున్సోత్ మధుకర్, గ్రామ సర్పంచ్ గేమ్ నాయక్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు అంగోత్ రాజు, కున్సోత్ బిచ్చ, ధరవత్ నవీన్, సందీప్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా లోకానికి కడియం క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ నాయకులు మారపాక రవి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



బేషరతుగా మహిళా లోకానికి కడియం క్షమాపణ చెప్పాలని జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకులు మారపాక రవి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నియోజక వర్గ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఎదుట విలేకరులతో మాట్లాడుతూ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ వేలాది మంది రేవంత్ రెడ్డి బహిరంగ సభకు తరలి రావడంతో, ఓడిపోతున్నాననే భయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరను వ్యక్తిగత విమర్శగా, అప్రజా పదజాలంతో మాట్లాడిన తీరును మహిళా లోకం ముక్తకంఠంతో ఖండిస్తున్నదని తెలిపారు. నియోజక వర్గ మహిళలు కడియం మాటల పట్ల నొచ్చుకున్నారని అన్నారు. ఇందిర వంద మీటర్లు కూడా నడవలేదని వ్యక్తిగత విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మాదిగ మహిళను కించపర్చే విధంగా మాట్లాడిన తీరును ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నామని అన్నారు. దేశానికి ఓ మహిళను భారత మాతగా, తెలంగాణ తల్లిగా పిలుచుకుని మహిళను గొప్పగా వర్ణిస్తున్నామని, అలాంటి మహిళ శక్తిని అవహేళన చేయడం తన మేధావి శక్తికి వదిలి పెడ్తున్నామని అన్నారు. తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే జరగబోయే 20న జరగబోయే కేసీఆర్ సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సింగపురం దయాకర్, వెంకటయ్య, నాగయ్య, గట్టు కోటేశ్వర్, మహిళా నాయకులు పద్మ, జ్యోతి రెడ్డి, మౌనిక, నీల లింగం, రాములు, రహ్మాతుల్ల, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ రైతు బిడ్డకు ఓయూ డాక్టరేట్

నవతెలంగాణ - నర్మెట్ట



వెల్దండ గ్రామానికి చెందిన మంద అశోక్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఫిలాసఫీలో డాక్టరేట్ పట్టా పొందారు..వివరాల్లోకి వెళ్తే వెల్దండ గ్రామంలోని ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన అశోక్ రాష్ట్ర, జాతీయ స్థాయి మీడియా మరియు అడ్వర్టైజింగ్ కంపెనీల్లో పని చేశారు, ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని తలచి దానికి ఉస్మానియా యూనివర్సిటీ యే సరైన వేదిక అని ఫిలాసఫీ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష రాసి రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించాడు, Bhagavad Gita The Sunlit Path of Humanity-A Study అనే టాపిక్ పైన ఫిలాసఫీలో పరిశోధన చేసినందుకు గాను వందేళ్ల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్‌డీ పట్టాను పొందడం జరిగింది, అశోక్ రాసిన పరిశోధనా పత్రాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ స్థాయి జర్నల్స్ లో ప్రచు రించబడ్డాయి.. తనకు పరిశోధనలో సహకరించిన గైడ్ పద్మావతీ, వంశీదర్ శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మల్లేశం ,తెలంగాణ యూనివర్శిటీ మాజీ రిజిస్ట్రార్ కృష్ణారావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అశోక్‌కి డాక్టరేట్ రావడం పట్ల ఓయూలోని పలు విద్యార్థి సంఘాల నాయకులు, మిత్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

19 న ప్రియాంక గాంధీ రోడ్ షోను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని మరోసారి ఆచరణ సాధ్యం కానీ హామీలతో మూడోసారి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తుందని ప్రజలు బిఆర్ ఎస్ పార్టీ మాయ మాటలు నమ్మ వద్దని కోరారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీని ఈసారి ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విషయాన్ని కాంక్షిస్తూ ఈనెల 19న ఉదయం 11 గంటలకు స్థానిక నెహ్రూ సెంటర్‌లో ప్రియాంక గాంధీ హాజరుకానున్న రోడ్ షోలో పి సిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, అ పార్టీ అభ్యర్థులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,భట్టి విక్రమార్క, కోరం కనకయ్య తదితరులు హాజరు కానున్నారని ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షో ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశం లో మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు,జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, ఎంపిటిసి మాళోత్ వెంకట్ లాల్,నాయకులు సాగర్ బాబు,టి.కష్ణ, జి.శ్రీను, షంషాద్ బేగం ఉన్నారు.

యశస్విని‌రెడ్డి పిటిషన్ కొట్టి వేసిన న్యాయస్థానం

నవతెలంగాణ-తొర్రూరు

న్యాయానికి,అన్యాయానికిమధ్య జరుగుతున్న యుద్ధంలో న్యాయం గెలిచింది.. ధర్మం నిలిచిందని ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం అన్నారు ల. తమ కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక యశస్విని రెడ్డి నామినేషన్ తిరస్కరించాలని కోర్టులో వేయించిన పిటిషన్‌ను కొట్టి వేయడంతో దయాకర్ రావు గుండెల్లో గుబులు మొదలైందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి నామినేషన్ తిరస్కరించాలని, దయాకర్ రావు తప్పుడు పత్రాలతో కోర్టులో వేయించిన పిటిషన్ కొట్టి వేయడంతో గులాబీ నేతల్లో భయం మొదలైందనారు. దయాకర్ రావు వేయించిన పిటిషన్ కోట్టి వేయడంతో, యశస్విని రెడ్డి నామినేషన్ ఎన్నికల కమిషన్ ఆమోదించటంతో ఓటమి భయంతో కుట్రలకు దారి తీస్తున్నారని ఆమె ఆరోపించారు. దయాకర్ రావు నీ ఆటలు సాగవు ఇక, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు నిన్ను పర్వతగిరికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

నవతెలంగాణ - స్టేషన్ లఘనపూర్

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ గడువు బుధవారంతో ముగిసింది. అక్టోబర్ 10న నామినేషన్ల ప్రక్రియ ముగిసే సరికి మొత్తంగా 28 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాగా, ఈనెల 13న పరిశీలనలో 5మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరిం చారు. మిగిలిన 23 మంది అభ్యర్థుల్లో 4మంది సోమవారం తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ప్రస్తుతం బరిలో 19 మంది ఉన్నట్లు ఆర్ఓ వాసం రామ్మూర్తి ప్రకటించారు.

ఉరివేసుకొని యువకుని మృతి

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. నారాయణపురం గ్రామ శివారు దుర్గమ్మ గుడి వెనకాల గల వ్యవసాయ పొలం వద్ద చెట్టుకి వద్ది దుర్గేష్(22) ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుడు మంగళవారం రాత్రి బయటకు వెళ్తున్నానని చెప్పి బైక్‌పై వెళ్లినట్టు మృతురాలి తల్లి వద్ది భాగ్యమ్మ తెలిపారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామనీ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం కేంద్రానికి చెందిన బీజేపీ పార్టీ చెందిన యువకులు గ్రామశాఖ అధ్యక్షులు కేమీడి యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో ఎల్ . చంద్ర శేఖర్ , ఇ .కార్తిక్ , ఇ.క్రాంతి కుమార్ , పి.రమేష్ , ఎన్.శ్రీకాంత్ , కె .అనిల్ , బి. రాజు గారు , డి .హరిప్రసాద్ , ఇ.కృష్ణ , జి.క్రాంతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో - ఆప్షన్ సభ్యులు జాని , కాటం కుమార్ స్వామి , ఎడ్ల రాజు , బోయిని జంపన్న , కె లక్ష్మి నారాయణ , లింగాల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు..

థియేటర్‌లో సెమీ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ప్రసారం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని భద్రాది థియేటర్‌లో భారత్- న్యూజిలాండ్ టీంల మధ్య బుధవారం జరిగిన సెమీ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ను శాటిలైట్ సిస్టం ద్వారా ప్రదర్శించారు. ఈ మ్యాచ్ ను ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అంగోత్ బిందు, ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, బిఆర్ ఎస్ గార్ల-బయ్యారం మండలాల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, తాత గణేష్ లు వీక్షించారు. ఈ మ్యాచ్ ను చూడడానికి మండలంలోని పలు గ్రామ పంచాయ తీలలో నుండి యువత, క్రీడా అభిమా నులు తరలి వచ్చారు. సెమీ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ను థియేటర్ లో ఉచి తంగా ప్రదర్శించిన



భద్రాద్రి థియేటర్ యాజ మాన్యానికి యువ త, క్రీడాకారులు అభినందనలు తెలిపారు.



16 నుండి ఓటర్ సమాచార స్లిప్‌ల పంపిణీ

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక వెల్లడి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 16వ తేదీ నుండి జిల్లాలోని డోర్నకల్ మహబూబాబాద్ నియోజకవర్గాలలోని ఓటర్లందరికి ఓటర్ సమాచార స్లిప్ లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో గల 101-డోర్నకల్ , 102-మహబూబాబాద్ నియోజకవర్గాలలో సంబందిత రిటర్నింగ్ అధికారి నాయకత్వములో, సెక్టోరల్ అధికారి ఆధ్వర్యంలో, ప్రజా ప్రతినిధుల సహకరముతో ప్రతి ఒక్క ఓటరు కు చేరే విధముగా ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ ప్రక్రియ 16 నుండి ప్రారంభం కానున్నట్లు వివరించారు. ఈ పంపిణీ ప్రక్రియ కోసం, శ్రీ బి. రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ లతో పాటు, ఓటర్ గైడ్‌లు మరియు సి-విజిల్ ఇన్ఫర్మేషన్ కరపత్రికలు ప్రతి ఓటరుకు ఓటు వేయటం పై అవగాహన కోసం పంపిణీ చేయనున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల తాసిల్దార్ పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

అయ్యప్ప దీక్ష స్వీకరించిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ అయ్యప్ప మాల దీక్ష స్వీకరించారు. బుధవారం మహబూబాబాద్ లో అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజారి నంబూద్రి ఆధ్వర్యంలో శంకర్ నాయక్ మాల స్వీకరణ చేశారు. గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యే శంకర్ నాయక్ అయ్యప్ప మాల దీక్షలోనే ప్రచారం నిర్వహించే విజయం సాధించారు. అదే సెంటిమెంట్‌తో ఈసారి కూడా అయ్యప్ప మాల దీక్ష స్వీకరణ చేశారు శంకర్ నాయక్ గత 20 ఏళ్లుగా ప్రతి ఏటా మాల స్వీకరణ చేస్తున్నారు వారితో పాటు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కూడా అయ్యప్ప మాల వేసుకొని దీక్ష స్వీకరించారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రోపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని బుధవారం తొర్రూరు పట్టణంలోని హైస్కూల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో 2023- 25 సంవత్సరమునకు ఎస్ టి యు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎన్నికల అధికారిగా భూపాలపల్లి ప్రధాన కార్యదర్శి కే. ప్రవీణ్ కుమార్, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి ఎస్. కష్ణయ్య హాజరైనారు. ఈ నూతన కమిటీ అధ్యక్షులుగా కొరవి సుధాకరా చారి, ప్రధాన కార్యదర్శిగా జి. యాకూబ్ రెడ్డి , అసోసియేట్ అధ్యక్షులు జి .యాకయ్య, టి. చంద్ర ప్రకాష్, ఉపాధ్యక్షులు డి.చంద్రమౌళి, మహిళా ఉపాధ్యక్షురాలు కే. శకుంతల, కార్యదర్శులు బి. సంపత్ కుమార్,ఈ. ఏకాంబ్రచారి, ఆర్థిక కార్యదర్శి ప్రభాకర్ రావు , సభ్యులు బి హరికష్ణ చారి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సుధాకరచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు బకాయిపడ్డ డి ఎ ను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఎస్ టి యు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనాలు విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-గూడూరు



ఎన్నికల నిమిత్తం భూపతి పేట గ్రామంలోని చెక్పోస్ట్ వద్ద బుధవారం రాత్రి మహబూబాబాద్ డిఎస్పీ సత్యనారాయణ వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు అమార్గంగా వెళుతున్న ఎమ్మెల్సీ తాతా మధు వాహనాన్ని కూడా తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సీఐ ఫణిధర్, ఎస్ఐ వంశీధర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని అసెంబ్లీకి పంపించడం చారిత్రాత్మక అవసరం

పోరాట పటిమ కలిగిన దుగ్గి కృష్ణను అధిక మెజార్టీతో గెలిపించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి సోమయ్య

నవతెలంగాణ-గార్ల

అనేక సంవత్సరాలు గా బడుగు, బలహీన వర్గాలు, వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, ఆదివాసులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఇలా అనేక పోరాట పట్టిన కలిగిన దుగ్గి కష్ణను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి సోమయ్య అన్నారు.ఇల్లందు నియోజకవర్గ సీపీఎం అసెంబ్లీ అభ్యర్థి దుగ్గి కష్ణ గెలుపును కాంక్షిస్తూ బుధవారం స్దానిక మంగపతిరావు భవనంలో కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన విస్తత స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.దేశంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో బిఆర్ ఎస్ పార్టీ లు బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కల్లబోల్లి మాటలతో పాలనా సాగించి ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు మాయ మాటలతో ప్రజలను బుట్టలో పడేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.ప్రస్తుతం ఎమ్మెల్యే అభ్యర్థులు గా పోటి చేస్తున్న ఇద్దరు ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలవకముందు ఒక పార్టీ గెలిచాక స్వలాభం కోసం మరో పార్టీ లోకి వెళ్ళి నియోజకవర్గ ప్రజలు ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతు న్నారని విమర్శించారు.నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలు సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను అసెంబ్లీకి పంపించి ప్రజా సమస్యలపై



అసెంబ్లీ లో గళం విప్పే అవకాశాన్ని కల్పించాల్సిన చారిత్రాత్మక అవసరం ఉందని చెప్పారు. అనంతరం పలు షాపులలో ఓట్ల ను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కుంట ఉపేందర్, కందునూరి కవితా, భూక్య హరి,మండల నాయకులు జి.రామారావు,వి.వెంకటేశ్వర్లు, ఎం.నాగమణి, ఎ.సత్యవతి,ఐ.గోవింద్, బి.లోకేశ్వరావు, కె.మహేశ్వరావు,కె. ఈశ్వర్ లింగం,బి.ఉపేందర్ రెడ్డి,ఎల్లయ్య,శ్రీను, మల్లయ్య, టి.రమా, కామేపల్లి మండల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంకై పోరాడడానికి సిద్ధం

సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-బయ్యారం

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడంలో సిద్ధంగా ఉండే సిపిఎం పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణను ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వేజెళ్ళ సైదులు రావు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సిపిఎం పార్టీ రాష్ట్రంలో 19 స్థానాల్లో పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పోరాటంలో ముందుండి పార్టీలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులుగా, మచ్చలేని మనిషిగా ఉన్న దుగ్గి కృష్ణను సిపిఎం పార్టీ ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యల పోరాటానికి, కార్మికుల, పేదల, బడుగు, బలహీన వర్గాల అభివద్ధికి నిరంతరం కషి చేసే, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడే, కష్టజీవులు పేద ప్రజలకు అండగా ఉండే సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆకాంక్షించారు.గెలుపు ఓటములకు సంబంధం లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా ఎప్పుడు సిద్ధంగా ఉంటదని పేర్కొన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ మాట్లాడుతూ... బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపన, మండలంలో బైరటీస్, పోడు భూముల సమస్యల పరిష్కారం, రోళ్ళపాడు సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం పెద్ద చెరువుకు నీరు అందించడం వంటి సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కార పోరాటంలో ముందుండే సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రజలు ఆదరించి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండా రాజన్న, సిఐటీయు జిల్లా అధ్యక్షులు కుంట ఉపేందర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు, మెరుగు వెంకన్న, అంగిరేకుల నాగేశ్వరరావు, మక్కెన తిరుపతిరావు, చంటి, మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

డబ్బు, అహంకారాన్ని ఓడించండి

ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

రాయల చంద్రశేఖర్

నవతెలంగాణ-బయ్యారం

వ్యక్తిగత స్వార్ధ ప్రయోజనాల కోసం వెంపర్లాడుతూ అధికారాన్ని చేజిక్కించుకొని ధనవంతులుగా మారి అహంకారంతో బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్న వారిని ఓడించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, ఇల్లందు ఇండిపెండెంట్ అభ్యర్థి గుమ్మడి అనురాధ, జిల్లా నాయకులు జగ్గన్నలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ కార్యాలయంలో బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఇల్లందుకు ఉన్న చారిత్రాత్మక నేపథ్యాన్ని విస్మరించి కొందరు స్వార్ధపరులు గెలిచిన తర్వాత ఇల్లందునుస్వార్ధ రాజకీయాలకు నిలయంగా మార్చారన్నారు. ఇల్లందు ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఏ మాత్రం కృషి చేయని కనకయ్య, హరిప్రియ లకు ప్రజలు మరోసారి అవకాశం కల్పిస్తే ప్రజలు మరోసారి మోసానికి గురికాక తప్పదని వారన్నారు.



మండలంలోని పెద్ద చెరువు కు సీతారామ ప్రాజెక్టు నీటిని నింపుటకు ఒక డిజైన్ ఏర్పాటు చేస్తే అదే బిఆర్ఎస్ పార్టీలో ఉన్న మరో లీడర్ బయ్యారం చెరువుకు నీళ్లు రాకుండా వేరే ప్రాంతం నుండి బయటికి మార్చిన స్థితి ఇక్కడ కనపడుతుందని, ఇదేనా ప్రజా సమస్యల పరిష్కారం వెలుగులో వారి సమస్యల కోసం పోరాటాలకు ముందుకు రావడానికి ఒక విద్యావంతురాలుగా ముందు కు వచ్చారని, మండల ప్రజలు తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మహబూబాబాద్ డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, మండల నాయకులు పూజల లచ్చన్న, పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపాటి పథ్వి, గ్రామ నాయకులు ముత్యాల భద్రయ్య చిన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మేలు జాతి దూడలను పొందాలి

నవతెలంగాణ-కొత్తగూడ

కత్రిమ గర్భోత్పత్తి ద్వారా మేలు జాతి దూడలను పొందాలని పశువైద్యాధికారి డాక్టర్ ఏ శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలం లోని గుంజేడు గ్రామం లో జిల్లా పశు గణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించి 63 పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గోపాలమిత్ర సూ పర్‌వైజర్ ఎండీ జహంగీర్, పశువైద్యసిబ్బంది ఎల్ ఎస్ ఏ లు రమేష్, అరుణ్, గోపాలమిత్ర లు సిహెచ్ వెంకటేశ్వర్లు, భాస్కర్, ఆవుల వెంకన్న, సతీష్, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఆలేరు విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-నెల్లికుదురు



రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలకు మండలంలోని జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల కు చెందిన టి శిరీష ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాస్ బుధవారం తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 1వ తేదీన హనుమకొండ లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు ఈనెల 15వ 16వ 17వ తేదీలలో మెదక్ జిల్లా తూప్రాన్ లో జరగనున్న పోటీలలో పాల్గొని ఆడున్నట్టు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన శిరీషను ఆ పాఠశాల బందం అభినందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల అధ్యాపకు బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

నవతెలంగాణ-గోవిందరావుపేట

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ షేక్ మస్తాన్ బుధవారం తెలిపారు. మండలంలోని పసర గ్రామంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం నిలువ చేసి విక్రయిస్తూ కొండి సంపత్ రెడ్డి పట్టు పడినట్టు తెలిపారు. సంపత్‌రెడ్డి నుండి 5940 రూపాయల విలువైన మద్యాన్ని పట్టుకుని సీజ్ చేసినట్టు చెప్పారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల కార్యదర్శిగా పుప్పిరెడ్డి దేవేందర్

నవతెలంగాణ-మహాదేవపూర్

ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , నాయకులు శ్రీను బాబు ఆదేశాల మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ బొమ్మపూర్ గ్రామానికి చెందిన పుప్పిరెడ్డి దేవేందర్‌ని మండల కార్యదర్శిగా నియమించారు. అనంతరం అక్బర్ ఖాన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, శ్రీధర్‌బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ గట్టయ్య, మేసినేని రవిచంద్ర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటి బిడ్డగా ఆదరిస్తే సేవకుడిగా పని చేస్తా

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**

నవతెలంగాణ-మల్హర్‌రావు



మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఆశీర్వదిస్తే సేవకుడిగా ఐదేళ్లుగా పని చేస్తానని మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో బుధవారం, మల్లారం, చిన్నతూండ్ల, పెద్దతూండ్ల, శాత్రజ్ పల్లి, దబ్బగట్టు, అడ్వాలపల్లి గ్రామాల్లో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రజలు మదుకు పూలవర్షంతో బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా పుట్ట మాట్లాడారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ఆదరిస్తే అభివృద్ధితో పాటు అనేక సేవలు చేశానని అన్నారు. మరోమారు అవకాశం కల్పిస్తే మీ బిడ్డల భవిష్యత్ బాధ్యత నేనే తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇంటింటికి వెళ్లి తన సేవలు, చేసిన అభివృద్ధిని వివరించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతి ఏడాది పేదింటి ఆడబిడ్డలకు పెండ్లి చేస్తానని, ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌లో ఉండే పేద విద్యార్థులకు హస్టల్ వసతి కల్పిస్తానని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పాలకులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో బిల్లులు మాయం చేసి సొంతింటి కలను విచ్ఛిన్నం చేశారని అన్నారు. ఈసారి గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్ల మంజూరీ చేయించి రూ.3 లక్షలతో పాటు తాను కొంత సాయం చేసి ఇంటి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. మల్హర్‌రావు పేరును ఈ మండలానికి పెట్టడాన్ని కాంగ్రెసోళ్లు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ రామారావు, సర్పంచ్ లు గొనె పద్మ,పులిగంటి మమత నర్సయ్య,అజ్మీరా ప్రమిలా రాజు నాయక్,విజయ నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు హరీష్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు రాజ్యం తెచ్చిన నాయకుడు కేసీఆర్

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర**

నవతెలంగాణ-రేగొండ



రైతు రాజ్యం తెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. బుధవారం గోరికొత్త పల్లి మండలంలోని సుల్తాన్ పూర్,వెంకటేస్వర్ల పల్లి, కొనరావు పేట,కొత్తపల్లి,గాంధీ నగర్,నిజాం పల్లి, గోరికొత్త పల్లి,జగ్గయ్య పేట,గ్రామాల్లో,నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ 60 ఏళ్లలో చేయని అభివృద్ధి బీఆర్ఎస్ చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ అనే చెప్పే పథకాలు మీరు పాలిస్తున్న అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్, సంక్షేమ పథకాలు అమలు చేసామని అన్నారు. ానున్న రోజుల్లో మరిన్ని పథకాలు కేసీఆర్, అమలు చేస్తారని అన్నారు. మూడు గంటల కరెంట్ ఇస్తాం అని చెప్పిన కాంగ్రెస్ కావాలో 24 గంటల కరెంట్ ఇచ్చే బిఆర్ఎస్ కావాలో ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాటిక సంతోష్, జడ్పీటీసీ సాయిని విజయ జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్ మహేందర్ బిక్షపతి శ్రీనివాస్ ముత్యం, సర్పంచులు అంబల చందు, రజిత రాజు, శ్వేతా రాజు, సంతోష్, ఇందిరా బాపురెడ్డి,సూదరబోయిన రజిత, సంతోష్, ఎంపీటీసీలు గండు కుమార్, హమీద్ స్వప్న రాంబాబు, ప్రతాపరెడ్డి, నాయకులు రాజయ్య మోహన్రావు రామారావు తిరుపతిరావు, రావణ్ నాయక్ విష్ణు శ్రీను, శైలజ రెడ్డి పాల్గొన్నారు.

యువత చూపు కాంగ్రెస్ వైపు : దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గంలో యువత కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకూ చేరికల జోరు ఊపందుకొంటుంది. బుధవారం మండలంలోని గాధంపల్లి,కొయ్యుర్, తాడిచెర్ల గ్రామాలకు చెందిన యువకులే కాకుండా మంథనిలోని లెక్కేపూర్ యువకులు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. వారికి జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు హస్తం కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిం చారు.ఈ సందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ యువత కోసం ప్రవేశపెట్టిన యువ వికాసం పథకానికి ఆకర్షనీతులై యువత కాంగ్రెస్ వైపు చూస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తోందన్నారు.శ్రీధర్ బాబు గెలుపే లక్ష్యంగా తాము కాంగ్రెస్ లో చేరుతున్నట్లుగా పార్టీలో చేరిన యువకులు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

గణపురం : గణపురం మండల కేంద్రంలోని చెల్పూర్ గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో బీఆర్ఎస్ నుండి భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో చేరారు. గాంధీనగర్ గ్రామంలో సర్పంచ్ మాదం మమతా సుధాకర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కాల్వ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని తెలిపారు.

మహాముత్తారం : మాహా ముత్తారం మండలంలోని సింగంపల్లి, పెగడపల్లి, గ్రామల బీఆర్ఎస్ నుండి పలువురు కార్యకర్తలు బుధవారం ఏఐసీసీ సెక్రెటరీ దుద్దిళ్ళ శ్రీదర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోచేరారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, మండల ప్రచార కమిటీ కార్యదర్శి సకినాల రాజు, ము లుగుపల్లి ఎంపిటిసి పుట్టపాక రాధా రాజయ్య, కనుకునూరు మాజీ సర్పంచ్ ఆత్కూరి పోచయ్య, చెన్నూరు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : రాపల్లి కోట, ఎనకపెల్లి, కృష్ణపేట, బొమ్మపూర్, పలిమెల మండలంలో శ్రీధర్ బాబు సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్‌లోకి వలసల జోరు...

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల,చిన్నతూండ్ల గ్రామాలకు చెందిన యువతతోపాటు పలువురు కాంగ్రెస్, బీజేపీ వీడి కారెక్కారు. వారిని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథని నియోజకవర్గంలో పుట్ట మదుకర్ చేస్తున్న అభివద్ధి పనులకు ఆకర్షణీయులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. రైతు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామారావు, సర్పంచ్‌లు గొనె పద్మ, పులిగంటి మమత నర్సయ్య, విజయ నాగేశ్వర్ రావు,యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అబ్బాపూర్ గ్రామంలో...

నవతెలంగాణ - ములుగు

అబాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి తాళ్ల పెల్లి సారయ్య, వీరలక్ష్మి దంపతులు, ఓరుగంటి కష్ణ, నల్లెల్ల శీను, తదితరులకు చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ గండి కుమార్ కల్పన, ఎంపిటిసి అరెందుల కుమార్ రాధిక, ఉపసర్పంచ్ నల్లల ప్రభాకర్, పిఎసిఎస్ సూరం రమేష్, మాజీ ఎంపిటిసి ఆకుతోట చంద్రమౌళి, రైతు సమన్వయ సమితి ఆరేల్లి రవి, వార్డ్ మెంబర్లు అనంతగిరి రవి, పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు కొండాపురం ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ కాళ్ళ రంగయ్య తెలిపారు. విశ్వబ్రాహ్మణ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీపెల్లి వెంకటేశ్వర్లు, బాణాల వెంకటేశ్వర్లు, కొత్తపెల్లి దేవేందర్, బాణాల చంద్రమౌళి. కందుకూరు రమేష్, బాలాజీ రమణాచారి, భద్రయ్య, బాణాల రామ్మూర్తి, మియాపూర్ సదానందం, చిరంజీవి, వీరభద్రయ్య, కొండాపురం ఉపసర్పంచ్ కొత్తపెల్లి కుమార్ స్వామి, 40 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంధం విజేందర్, రాష్ట్ర నాయకులు గంధం సురేందర్, మండల నాయకులు గంధం సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన హక్కులకు పోరాడేది ఎర్రజెండా : కారం

నవతెలంగాణ-వెంకటాపురం

గిరిజన, పేదల హక్కుల కై పోరాడేది ఎర్రజెండా అని వాటి సాధన కై పోరాడే కమ్యూనిస్టును అసెంబ్లీకి పంపాలని భద్రాచలం నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య అభ్యర్థించారు. బుధవారం నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలు కొత్తగుంపు, తిప్పాపురం, కలిపాక, పెంకవాగు ,ముత్తారం, సీతారాంపురం, రామచంద్రాపురంలో ప్రచారం చేపట్టారు. గిరిజన ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గిరిజనుల ను అసెంబ్లీకి పంపిస్తే అసమస్యల పరిష్కరించే దాకా పోరాడుతామని ఆయన హామీనిచ్చారు. గత ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య గిరిజనుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించారా అని అన్నారు. బీఆర్ఎస్ పది సంవత్సరాలుగా ఏజన్సీలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. సిపిఐ(ఎం) అభ్యర్థిగా తనను గెలిపిస్తే గిరిజన గిరిజనేతరుల సమస్యలను పరిష్కరించడంలో ముందు వరుసలో ఉంటానాని అన్నారు. గతంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలుగా పనిచేసిన కుంజా, బొజ్జి , సున్నం రాజయ్య వారసుడిగా తాను వచ్చానన్నారు. 20 సంవత్సరాలుగా భద్రాచలం నియోజకవర్గం లో అనేక ఉద్యమాలు చేశానని గుర్తు చేశారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు యలమంచిలి రవికుమార్, పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ,మాజీ జడ్పిటిసి వంకా రాములు , మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ గఫూర్ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన ఇసుక లారి

అక్కడికక్కడే ఒకరు మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూర్‌నాగారం మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామానికి సమీపంలోని బృహస్పతి పల్లె ప్రకృతి వనం వద్ద బుధవారం మధ్యాహ్నం ఇసుక లోడ్ తో వస్తున్న లారీ ఒక్కసారిగా స్టీరింగ్ ఊడిపోవడంతో అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో ఇసుక లారీలో ప్రయాణిస్తున్న మంగపేట మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన పెయింటర్ కొత్తపల్లి సమ్మయ(55) అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు కుటుంబం హైదరాబాదుకు వలస వెళ్లి అక్కడే జీవనం గడుపుతుంది. దీపావళి పండుగకు కోమటపల్లి స్వగ్రామం వచ్చి అనంతరం తిరిగి హైదరాబాద్ వెళుతుండగా ఏటూరునాగారం చెక్ పోస్ట్ వద్ద వాజేడు మండలంలోని ధర్మారం ఇసుక క్వారీ నుండి లోడుతో వస్తున్న లారీ ఎక్కగా మూడు కిలోమీటర్ల దూరం కూడా ప్రయాణం చేయకుండానే మృత్యు ఒడిలోకి చేరుకున్నాడు. జహీరాబాద్‌కు చెందిన లారీ యజమాని సామెల్ కర్ణాటకకు చెందిన యశ్వంతును డ్రైవర్‌గా పెట్టుకోగా ఆయన ఈ సంఘటనలో లారీలో ఇరుక్కుపోయారు. సివిల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకోగా అక్కడికక్కడే ఒకరు మృతి చెందారు. లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా మూడు గంటలపాటు గ్రామస్తుల సహాయ సహకారాతో యశ్వంత్ ను కాపాడి చికిత్స నిమిత్తం ఏటూర్ నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. ఒకరి ప్రాణం కాపాడిన సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బందిని గ్రామస్తులు వాహనదారులు అభినందించారు.

ఆదివాసీ గొత్తి కోయాల ఆత్మబంధువు సీతక్క

ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్

నవతెలంగాణ - ములుగు



ఆదివాసీ గొత్తి కోయాల ఆత్మబంధువు ఎమ్మెల్యే సీతక్క అని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని నంది పడు గొత్తికోయ గూడెంలో సీత్తక్క గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సీతక్క కరోనా సమయంలో గొత్తి కోయ లను ఆదుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గొత్తి కోయాలకు చేసింది ఏమీ లేదని అన్నారు. గొత్తికోయగూడాలకు విద్య, వైద్యం, విద్యుత్, నీటి సౌకర్యం కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కత్తేరాపెల్లి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావ్వంపెల్లి సారయ్య, ద్బొట ముత్తన్న, గుమ్మడి మరన్నా,సత్తిస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

రమణారెడ్డిని ఆదరించాలి: మున్సిపల్ చైర్‌పర్సన్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజా సేవకుడు గండ్ర వెంకట రమణారెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు కోరారు. బుధ వారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సెగ్గంపల్లి ఒకటవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ నియోజకవర్గంలో పాటు భూపాలపల్లి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన రమణారెడ్డికి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ 1వ వార్డు అధ్యక్షుడు గోనె రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ బెడ్డల పోషయ్య, యూత్ అధ్యక్షులు సెగ్గం రంజిత్, సీనియర్ నాయకులు బెంబడి కోటేశ్వర్, గోనె సమ్మయ్య, కొత్తపల్లి సుధాకర్ , జడి అశోక్, లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రాఘవపట్నం గ్రామంలో సర్పంచ్ దెబ్బగట్ల లలిత శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో వల్ల అన్ని వర్గాల పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అనంతరం రాఘవ పట్నం సర్పంచ్ లలిత మాట్లాడుతూ.. ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తామని బడే నాగజ్యోతికి భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్, గోవిందరావుపేట రైతు బంధు కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, కంఠం నాగేశ్వరరావు ఫక్రుద్దీన్ నగేష్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.



ఘనంగా బిర్సాముండా జయంతి

నవతెలంగాణ- మంగపేట

గిరిజనులకు ఆరాధ్యదైవం బిర్సాముండా అని శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిష నాగరమేశ్ అన్నారు. బుధవారం మండలంలోని వాగొడ్డు గూడెం గ్రామంలో వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో బిర్సాముండా 149వ జయంతిని చౌలం సాయిబాబు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిదులుగా బాడిష నాగరమేశ్, వనవాసి జిల్లా మహిళ నాయకురాలు కొమరం ధనలక్ష్మిలు హాజరై బీర్సా ముండా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ పాల కులకు వ్యతిరేకంగా నాడు బిర్సాముండా ఎన్నో ఉద్యమాలు చేపట్టాడని అన్నారు. గిరిజన మత సహస్రాబ్ది ఉద్యమానికి నాయకత్వం వహించారని, గిరిజన సమాజంలో ప్రబలంగా ఉన్న మూఢనమ్మకాలను తొలగించే ప్రచారాన్ని చేపట్టారని వెల్లడించారు. బిర్సా ముండా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటుకు నాయకత్వం వహించారని ఆయన ఘనతను కొనియాడారు. అనంతరం స్కూల్ పిల్లలకు పెన్నులు ,పలకలు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రద్దా జాగరణ జిల్లా ప్రముఖు మడకం రాజేష్,కొమరం శివాజీ,గట్టిపల్లి అర్జున్ ,చౌలం నవీన్,సున్నం సురేష్,చౌలం సింధూ,మడకం నర్సయ్య గ్రామ పెద్దలు సున్నం భుజంగరావు, బొగ్గుల కష్ణమూర్తి,గట్టిపల్లిరత్తమ్మ,సున్నం నాగమ్మ శ్రీరామకష్ణసేవాట్రస్ట్ సభ్యులు గుమ్మల వీరాస్వామి,మునిగేల నరేష్ ,ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు

నాణ్యమైన విద్యనందించాలి : డీఈఓ

నవతెలంగాణ - ములుగు

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీఈఓ జి పాణిని తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు విజయమ్మ అధ్యక్షతన నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ పథకం కూడా ప్రారంభించామని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. రాష్ట్రంలో ములుగు జిల్లా పదవ తరగతి ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యంగా పదవ తరగతి విద్యార్థులకు ఒక గంట అదనంగా ప్రత్యేక తర్వాత నిర్వహిస్తున్నామన్నారు. వీటిని వినియోగించుకొని డిసెంబర్ లోగా సిలబస్ పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు విధిగా కాంప్లెక్స్ సమావేశాలకు హాజరై వృత్తిపర నైపుణ్యాలను పెంచుకొని క్షేత్రస్థాయిలో పిల్లలకు బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు రాఘవులు, సంజీవ, స్థానిక మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎన్మెం విజయమ్మ, జిల్లా రిసోర్స్ పర్సన్లు సతీష్, షర్మిల, నాగిరెడ్డి, ప్రాథమిక, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొత్తికోయల పేరు చెప్పి దోచుకున్న సీతక్క

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు(వెంకటాపూర్)

ములుగు జిల్లాలో ఉన్న గొత్తికోయలను అభివృద్ధి చేస్తానని వివిధ దేశాల నుంచి సీతక్క నిధులు తీసుకొచ్చి దోచుకున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోని గుం టూరుపల్లె, రామాంజపూర్, గుర్రంపేట, పెగడపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడారు. చత్తీస్‌ఘడ్ లో వేలకోట్ల కాంట్రాక్టులు చేసి సంపాదించిన అవినీతి సొమ్ముతో ములుగు ఓటర్లను మభ్యపెట్టి గెలవాలని చూస్తోందని అన్నారు. అవినీతి సొమ్ముతో ఈ ప్రాంత



యువతను తాగుడుకు బానిస చేసి వాళ్ళ ఆరోగ్యాలు దెబ్బతినేలా సీతక్క చర్యలు ఉన్నాయన్నారు. రైతుబంధు అవసరం లేదంటున్న కాంగ్రెస్ నేతలను నిలదీయాల న్నారు. అభివృద్ధికి అడ్డుగోడగా నిలిచిన కాంగ్రెస్‌ను బొంద పెట్టాలన్నారు. గతంలో ఈ ప్రాంతానికి చెందిన మంత్రి సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, కేటీఆర్ ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడ్డారని అసెంబ్లీ సాక్షిగా ధన్యవాదాలు చెప్పి, ఇప్పుడు వారు నిధులు మంజూరు చేయలేదని సీతక్క అనడం సరికాదన్నారు. 20 ఏళ్లుగా రాజకీయంలో ఉన్న సీతక్క ములుగుకు చేసిందేంటో చెప్పకుండా కేటీఆర్, హరీష్ రావులపై విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటుందన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల ఇన్‌చార్జ్ సాంబారి రామారావు మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, గ్రామ అధ్యక్షుడు పిన్నింటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశం మందిరంలో కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, భూపాల పల్లి సాధారణ పరిశీలకులు అభయ్ నందన్ అభస్తా, ఎన్నికల వ్యయ పరిశీలకులు కౌశిక్ రాయ్, పోలీస్ పరిశీలకులు అమిత్ కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 317 పోలింగ్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, కనీస మౌలిక వస్తువుల కల్పన పూర్తి చేశామని అన్నారు. అవసరార్థులు దాదాపు 144 మంది ఇంటి నుంచి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారని, రిటర్నింగ్ అధికారి ద్వారా వీరి వివరాలు రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేస్తామని తెలిపారు. 18న బ్యాలెట్ పేపర్ ముద్రణ జరుగుతుందని అన్నారు. ఎన్నికలో 15 కంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉంటే మరో మారు ఈవిఎం ర్యాండమైజేషన్ చేయాలన్నారు. ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందిస్థామన్నారు. చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల సమీపిస్తున్న సమయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన విఐపి ప్రచారం కోసం హెలిపాడ్ వినియోగించుకోవడానికి 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయాలలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఉండే ఫిర్యాదుల పరిష్కారానికి సి విజల్ యాప్ ను విస్తతంగా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే , అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

అభివృద్ధిని అడ్డుకుంటున్న సత్యనారాయణరావు : గండ్ర జ్యోతి

నవతెలంగాణ-గణపురం

బుద్ధారం గ్రామంలో సీసీ రోడ్లు మంజూరు అయ్యా యని వాటిని వేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్న గండ్ర సత్యనారాయణరావుకు బుద్ధారం గ్రామస్తులు బుద్ధి చెప్పాలని జడ్పీ చైర్పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. బుధవారం గణపురం మండలం బుద్ధారం, బుర్రకాయల గూడెంలో ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు బుద్ధారం గ్రామానికి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనా రాయణరావు ఏమి చేశాడని ప్రశ్నించారు. తాము సీసీ రోడ్లు ఆసుపత్రి సబ్ సెంటర్ భవనం మంజూరు చేశామన్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయగా పనులను సత్యనారాయణరావు సర్పంచ్‌తో తీర్మానం ఇవ్వకుండా అడ్డుకున్నాడన్నారు. ఆయన భార్య జెడ్పిటిసిగా ఏమి పనులు చేసిందో చెప్పాలన్నారు. సానుభూతితో సత్యనారాయణ



రావుకు ఓట్లు వేస్తే ఐదు సంవత్సరాలు బాధపడాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పార్టీలకతీతంగా అభివద్ధి పలాలు అందించిన ఘనత ఆయనకే ఉందన్నారు. సత్యనారాయణ రావు స్వగ్రామంలో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి, అంబటిపల్లి సంపత్‌రావు, గణపతి, సంపత్, నిషా, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-గణపురం

ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని భూపాలపల్లి డీఎస్పీ రాములు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో చిట్యాల సీఐ వేణుచందర్ ఎస్సై మచ్చ రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీసు కావాతు నిర్వ హించి బస్టాండ్ కూడలిలో ఆయన మాట్లాడారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అల్లర్లు



జరగకుండా చూసుకోవాలన్నారు. అల్లర్లు జరిగితే కేసు నమోదు చేస్తామన్నారు.

టేకుమట్ల : ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని ఏంపేడు, వె లంపల్లి, రాఘవరెడ్డి పేట గ్రామాలలో ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎన్నికల ప్రవర్తన నియమావళిని అందరూ పాటించాలన్నారు. గ్రామాల్లో మద్యం, డబ్బు పంపిణీ జరిగితే తమకు సమాచారం అందించాలని సూచించారు. సమయపాలన పాటించి ఎలక్షన్ సిబ్బందికి, పోలీసులకు గ్రామస్తులు సహకరించాలన్నారు.

'అవగాహన కలిగి ఉండాలి '

నవతెలంగాణ - కాటారం

ఓటు హక్కు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ మానవహారం నిర్వహించారు. మండల కేంద్రంలోని హై స్కూల్ విద్యార్థులతో టీచర్లతో ఓటర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీఓ ఉపేంద్రయ్య, ఏపీవో వెంకన్న, ప్రధానోపాధ్యాయులు హైమద్, ఉపాధ్యాయులు పరం సింగ్, సుజాత, కార్యదర్శి షగిర్ ఖాన్, విద్యనాథ్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

'వినియోగించుకోవాలి '

నవతెలంగాణ -మహాముత్తారం

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల పరిధి దొబ్బలపాడ్ మాడల్ స్కూల్‌లో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మానవహారంలో ఆయన మాట్లాడారు. తాసిల్దార్ డి శ్రీనివాస్, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజన్న, ఎంపీఓ ఎం శ్రీనివాస్‌రావు, ఏపీఎం రామకష్ణ, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.

మోసపోవద్దు : ఎస్సై

నవతెలంగాణ-గణపురం

ఆన్లైన్ గేమ్స్ పార్ట్ టైం జాబ్స్ అని చెప్పి, టెలిగ్రామ్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ లో మెసేజెస్ పంపి అమాయక ప్రజలను మోసం చేస్తూ లక్షల రూపాయలను దోచుకుంటున్నారని ఎవరు ఈ మోసాల బారిన పడవద్దని ఎస్సై మచ్చ సాంబ మూర్తి కోరారు బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్లసమావేశంలో ఆయన మాట్లాడారు. యాప్స్ పేరుతో లోన్స్ ఇస్తామంటూ వ్యక్తి గత సమాచారాన్ని చోరీ చేస్తారన్నారు. సైబర్ నేరానికి గురైతే 1930కు ఫిర్యాదు చేయాలన్నారు.

కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

పెద్దంపేటలో సిఐ, ఎస్సైలు కిరణ్ రాజకుమార్ ఆధ్వర్యంలో బుధవారం కార్డన్ సెర్చ్ నిర్వహించి ఇంటింటి తనిఖీలు చేపట్టారు. అనంతరం ప్రధాన కూడలిలో ప్రజలతో ప్రత్యేక సమావేశమై వారు మాట్లాడారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు తెలపాలని అన్నారు. మావోయిస్టుల సమాచారం అందిం చిన వారికి నగదు బహుమతి ఇచ్చి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గుట్కా గుడుంబా విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

c m y k

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎం అశోక్ కుమార్

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ స్థానిక శాసనసభ్యుల ఎన్నికల నిర్వహణకు మండలంలో సర్వం సిద్ధం చేసినట్లు తాసిల్దార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎం.అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం నవతెలంగాణతో మాట్లాడుతూ పలు వివరాలను వెల్లడించారు. మండలంలో మొత్తం 51 బూతులను 39 లొకేషన్‌లలో ఏర్పాటు చేసినట్లు అన్ని బూతులను క్షుణ్ణంగా పరిశీలించి కావలసిన ఏర్పాట్లు మౌలిక వసతులను కల్పించినట్లు పేర్కొన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలకు పాఠశాలకు ప్రహరి గోడలు లేని చోట భారీ గేట్లు ఏర్పాటు చేసినట్లు, ప్రతి పోలింగ్ బూతులో వికలాంగుల కోసం ఒక ట్రై సైకిల్, పోలింగ్ బూత్ వద్ద టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం, విద్యుత్ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక బూతుల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాటు చేసినట్లు తెలిపారు., మండలంలో మొత్తం 51 పోలింగ్ బూత్ లో 46,591 మంది ఓటర్లు ఉండగా , అందులో 23, 503 పురుషులు, 23,536 మహిళలు, అదర్స్ 2 ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు.



సీపీఐ బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి

కనకయ్య గెలుపునకు కృషి చేయాలి

నవతెలంగాణ -గార్ల

అసెంబ్లీ ఎన్నికలలో సిపిఐ పార్టీ మద్దతు తో ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న కోరం కనకయ్య గెలుపునకు సమిష్టిగా కషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్ సారథి లు కోరారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ అధ్వర్యంలో అ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య గెలుపును కాంక్షిస్తూ కట్టెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన విస్తత స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నీళ్ల, నిధులు, నియమాకాల పేరుతో అధికారం చేపట్టి డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఉద్యోగాలు ఇవ్వకపోవడం,దళితుల కు మూడు ఎకరాల భూమిని ఇస్తామని వాగ్దానం చేసిన సియం కేసీఆర్ వాటిని విస్మరించారని మండిపడ్డారు. హక్కుల ను హరిస్తూ హైదరాబాదు లో ధర్నా చౌక్ ను ఎత్తివేయడం, దళిత బంధు పేరుతో దళిత జాతిని దగా చేయడం, నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకుండా చేసి కుటుంబ సభ్యులకు పదవులకు మాత్రం పదవులు దక్కించుకున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు అహర్నిశలు శ్రమించి కనకయ్య ను అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్ లాల్, నాయకులు జె.వెంకన్న,నరసింహారావు, సాగర్ బాబు, టి.కష్ణ,లోకేష్ ఉన్నారు.

శంకరన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

మండల సోషల్ మీడియా ఇంచార్జ్ దార్ల భాస్కర్

నవతెలంగాణ -ఇనుగుర్తి

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మండల బీఆర్ఎస్ పార్టీ యూత్, సోషల్ మీడియా ఇంచార్జ్ దార్ల భాస్కర్ అన్నారు. బుధవారం నాడు..స్తానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇనుగుర్తి మండల సోషల్ మీడియా బూత్ ఇంచార్జుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దార్ల భాస్కర్ మాట్లాడుతూ.. కేసీఆర్ అంటేనే ఒక నమ్మకమని, వెనుకబడిన గిరిజన ప్రాంతమైన మానుకోటను అన్ని విధాలుగా అభివద్ది చేశారని, జిల్లాగా ఏర్పాటు చేయడమే గాక, మెడికల్, ఇంజనీరింగ్, హార్టికల్చర్ కాలేజీలు ఏర్పాటు చేశారు. గత పదేండ్లుగా మానుకోటలో జరిగిన అభివద్ది గురించి ప్రతీ ఒక్కరికీ వివరించాలన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా బూత్ ఇంచార్జులు నవనందుల శ్రీను, ఆది చందు, గుగులోత్ రవినాయక్, ఎలమద్రి ప్రభాకర్, బూర రజినీకాంత్, గడ్డం వెంకటేష్, వోడపల్లి సందీప్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇల్లందు గడ్డపై ఎగిరేది నీలి జెండానే

నవతెలంగాణ-గార్ల

అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లందు గడ్డపై బిఎస్పి జెండా ఎగర నుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాధావత్ ప్రతాప్ నాయక్ అన్నారు.ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బాదావత్ ప్రతాప్ నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ మండల కేంద్రం లో బహుజన సమాజ్ పార్టీ అధ్వర్యంలో పురవీధులలో బ్యాండ్ మేళా లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న రాష్ట్రం లో మెజార్టీ జనాభా కలిగిన ఎస్సీ, ఎస్టీ, బిసి ఇతర వెనుకబడిన కులాల కు చెందిన ప్రజలకు రాజ్యాధికారం కాకుండా కేవలం ఓట్లు చేయించుకోవడానే వాడుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఎంతోమంది నిరుద్యోగ విద్యార్థుల ఆత్మబలిదానాల ఏర్పాటు చేసుకున్న ఓటర్లు పడి తమ విలువైన ఓట్లను వథా చేసుకో కుండ బిఎస్ పి పార్టీ కి ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, నాయకులు శ్రీనివాస్ ఉన్నారు.

ఇద్దరు ప్రేమికుల ఆత్మహత్య

నవతెలంగాణ-ఏటూరునాగారం

మా ప్రేమను కుటుంబాలు అంగీకరిస్తాయా అనే అపోహతో ఇద్దరు గాఢ ప్రేమికులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఏటూరు నాగారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఏటూరునాగారం గ్రామానికి చెందిన కార్పెంటర్ బెజ్జంకి వేణుగోపాల్, అరుణ కుమారుడు బెజ్జంకి రాజేష్(25) , మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన మాదరి శిరీష(22) మూడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఏటూరునాగారం డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్నారని, ఇదే క్రమంలో పెద్దలు వారి వివాహం చేస్తారో లేదో అని అపోహపడి మంగళవారం రాత్రి మల్లూరు గుట్ట వద్ద పురుగులమందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నారు. ఇరువురు కుటుంబ సభ్యులు ఎంజీఎంకు శిరీష, రాజేష్‌ను తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మత్యువాత పడ్డారు. మంగపేట ఎస్సై రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. క్షణికా వేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబాలు చిన్నా బిన్నం అవుతాయని స్థానికులు వాపోయారు.

ఇల్లందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు తథ్యం

జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని, అత్యధిక మెజార్టీ సాధించడానికి కార్యకర్తలు గ్రామాల్లో విస్తతంగా ప్రచారం నిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తత స్థాయి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ..ఇల్లందు నియోజక వర్గంలో ఎన్నికలకు ఇంకా ఎక్కువ రోజుల సమయం లేదని నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో ముందుండాలని ప్రతి వంద మంది ఓటర్లకు ఒక ఇంచార్జీని ఏర్పాటు చేశారని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి పనులను వివరించాలన్నారు. పార్టీలోకి కొత్త వారు జాయిన్ అవుతున్నారని, పాత వారు కొత్త వారు అనే భేదం లేకుండా అందరూ కలిసి ప్రచారం నిర్వహించి ఇల్లందులో బిఆర్ఎస్ పార్టీని, హరిప్రియ నాయక్ ను గెలిపించి కేసిఆర్ కు ఇల్లందు సీటును కానుకగా అందించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మాట్లాడుతూ... 2014లో అధికారంలో వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల అభివద్ధి కోసం, అన్ని వర్గాల, కులాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఎన్నో అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన బిఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ నాయక్ ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇల్లందు ఎమ్మెల్యేగా హరిప్రియ నాయక్ గెలిస్తే బయ్యారం పెద్ద చెరువును మినీ రిజర్వాయర్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లి ముమ్మర ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరిసింగ్ నాయక్, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

నాన్ లోకల్ ఎలా అవుతా.. : రామచంద్రనాయక్

నవతెలంగాణ - చిన్నగూడూరు

రెండుసార్లు ఎమ్మెల్యేగా ఓటమి చెందిన ప్రజలకు అందుబాటులోనే ఉన్నానాని నేను తిరిగినట్లు రెడ్యా నాయక్ కూడా నియోజకవర్గంలో తిరగలేదు.. నేను నాన్ లోకల్ ఎలా అవుతానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సార్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరిపెడ కేంద్రంలో ఆసుపత్రి నిర్మించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే నాణ్యమైన డ్యాములు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, రోడ్లు, సీసీ రోడ్లు, సబ్బండ కులాలకు సంక్షేమ పథకాలు, పెన్షన్స్ అందాయని అన్నారు. కాంగ్రెస్ తీసుకొచ్చిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలు విశ్వసిస్తు న్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాకర్, గౌరవ సలహాదారులు రాంరెడ్డి, మండల అధ్యక్షులు బిక్కు నాయక్, వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, నాయకులు కష్ణారెడ్డి,రాజేందర్‌రెడ్డి, (నగేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కు షాక్..

మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ జడిగల వెంకటరమణ ఆయనతోపాటు 50 కుటుంబాలు,గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన రంజిత్ రెడ్డి, సైదమ్మ, మల్లయ్య, కృష్ణరామచంద్రనాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సింగరేణి అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం : వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణి అభివద్ధి కెసిఆర్ ప్రభుత్వంతోనే సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి సింగరేణి 1వ గని వద్ద ఎన్నికల ప్రచారంలో భాగంగా నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కార్మిక సోదరులు అందరూ సహకరించాలని భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకట రమణా రెడ్డి అభ్యర్థించారు. టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్, మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి సింగరేణి కాకతీయ ఖని 1వ ఖని వద్ద నేరుగా కార్మికులకు కలుసుకున్నారు. సింగరేణి కార్మికుల భవిష్యత్తు భూపాలపల్లి పట్టణం మరింత అభివద్ధి చెందాలన్న, కసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా తాను అనేక సేవలందించానని, గుర్తించి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే : రమేష్

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్రంలో రానున్నది తెలంగాణ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిష నాగరమేష్ అన్నారు. బుధవారం గ్రామకమిటీల ఆధ్వర్యంలో వాగొడ్డుగూడెం పంచాయతీ పరిధి పాత చీపురుదుబ్బ, కొత్తచీపురుదుబ్బ, నడిమిగూడెం, రామచంద్రుని పేట పంచాయతీ పరిధి కేసీఆర్ కాలనీ ,చుంచుపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఇతర పార్టీ లు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలిపించుకోవాలని పిలుపుని చ్చారు. మహిళా విభాగం జిల్లా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, గ్రామకమిటీల అధ్యక్షులు పగడాల వెంకటరెడ్డి, చింత చందర్రావు,నాయకులు సున్నం రాంబాబు, నరేష్, జలసూత్రం వాసు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలన

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సిఐ శంకర్ ఎస్ఐ మస్తాన్ బుధవారం పరిశీలించారు. పస్రా, గోవిందరవుపేట,దుంపెల్లిగూడెం,రాంనగర్ ,కోటగడ్డ, రాఘవపట్నం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని అన్నారు. ఓటు హక్కును విని యోగించుకోవాలని అవసరమైన అన్ని ఏర్పాట్లను పోలీస్ శాఖ ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

ఓటు హక్కుపైఅవగాహన ర్యాలీ

మహాదేవపూర్ : మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, సెర్ప్ సిబ్బంది ఓటు హక్కు పై బుధవారం మండల కేంద్రంలో అవగాహన కల్పిస్తూ ర్యాలీగా మహాదేవపూర్ బస్టాండ్ ఆవరణ వరకు వెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ18 సంవత్సరాలు పూర్తయిన ఓటు హక్కు కలిగి ఉన్న యువత ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు, తాసిల్దార్ లక్ష్మి రాజమ్ మాట్లాడుతూ ఓటును వినియోగిం చుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. అనంతరం ఉద్యోగులందరూ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేసినారు. ఎంపీడీవో రవీంద్రనాథ్ , తాసిల్దార్ లక్ష్మీరాజం, మండల పంచాయతీ అధికారి ప్రసాద్, ఉపాధి హామీ ఏపిఓ రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడిగా స్వామి

నవతెలంగాణ - కాటారం

తెలంగాణ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా కాటారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులు బి స్వామిని నియమిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ తెలిపారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.



కర్ణాటకలో చేసి చూపించాం.. తెలంగాణలోనూ చేస్తాం

కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు

నవతెలంగాణ-తొర్రూరు

కర్ణాటకలో కాంగ్రెస్ హామీలు నెరవేర్చడం లేదని, తెలంగాణలో ఏం అమలు చేస్తుందంటూ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండురావు మండిపడ్డారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కర్ణాటక పీసీసీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ గుర్రపు నాయుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హను మాండ్ల ఝాన్సీ రెడ్డి, పార్లమెంట్ ఇన్చార్జి శోభారాణి లతో కలిసి కర్ణాటక మంత్రి దినేష్ గుండురావు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....కర్ణాటకలో హామీలు అమలవుతున్నాయో లేదో వచ్చి చూడాలని కేసీఆర్‌ను ఆహ్వానిస్తే ముఖం చాటేశారని.. పైగా అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో తాము ఇచ్చిన 'గ్యారంటీ' హామీలను అమల్లోకి తెచ్చామని.. తెలంగాణలోనూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ప్రకటించారు. తెలంగాణలో ప్రజల స్పందన చూస్తుంటే కేసీఆర్ ఓడిపోవడం ఖాయమని తేలిపోతోం దన్నారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధం లేని బీఆర్ఎస్ కోవర్ట్ ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి నిజాయితీకి మారుపేరైన యశస్విని ఝాన్సీ రెడ్డి పై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి చిలువేరు కష్ణమూర్తి, అచ్చిరెడ్డి, రవి నాయక్, అశోక్ రెడ్డి, మల్లేశం గౌడ్, కుమారస్వామి, మహిళ బ్లాక్ అధ్యక్షురాలు ఉష, ప్రశాంతి పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో ఆరు నామినేషన్‌ల ఉపసంహరణ

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 30న జరగనుండగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట అసెంబ్లీ (107)ఎస్సీ నియోజకవర్గంలో పోటీ చేసేందుకుగాను ఈనెల 3 నుండి 10వ తేదీ వరకు 26 మంది అభ్యర్థుల నుండి 42 నామినేషన్లు దాఖలు కాగా వర్ధన్నపేట అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిల బృందం క్షుణ్ణంగా పరిశీలించి 15వ తేదీన ఉపసంహరించుకునే అభ్యర్థులు ఉపసంహరించుకునేందుకు అవకాశం కల్పించగా వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఉపసంహరించుకున్న వారిలో నలుగురు స్వతంత్రులు ఉండగా ఒకరు ఏఐఎఫ్‌బీ పార్టీ అభ్యర్థిగా మరొకరు బీసీవై పార్టీ అభ్యర్థి ఉన్నారు.

ఆరూరి నిర్మల (స్వతంత్ర), ఇసంపల్లి వేణు (అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ), ఇల్లందుల శోభన్ బాబు (స్వతంత్ర), జోగు శ్యామ్ (స్వతంత్ర), తాటికాయల సతీష్ బాబు (స్వతంత్ర), ఐత ప్రవీణ్ (బిసివై) లు ఉపసంహరించుకున్నట్లు వర్ధన్నపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే తెలిపారు.

దీపావళి బతుకమ్మ పండుగకు పూర్తి సహకారం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని సీతంపేటలో ప్రతి యేట ప్రత్యేకంగా నిర్వహించే నేతకాని కులస్తుల దీపావళి బతుకమ్మ పండుగ నిర్వాహణకు పూర్తి సహాయసహకారాలు అందిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. హన్మకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో నేతకాని కులస్తుల దీపావళి స్పెషల్ పండుగ ఆడియో, వీడియో సీడీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైటర్ జావిద్‌పాషా, సింగర్, సేకరణ దుర్గం భారతి, సంధ్య, సింగర్ బండారి చేరాలులను ఎమ్మెల్యే అభినందించారు. త్వరలోనే మ్యూజిక్‌లో రిలీజ్ అవుతుందని తెలిపారు.

రాజనాల శ్రీహరి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

- బీఎస్‌పీ ఎమ్మెల్యే అభ్యర్థి, ట్రాన్స్‌జెండర్ పుష్పితలయ



నవతెలంగాణ-వరంగల్

ట్రాన్స్ జెండర్స్‌ను అవమానపరిచే విధంగా రాజనాల శ్రీహరి వాక్యాలు చేయడం సరైనది కాదని , తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే బీఎస్పీ అభ్యర్థి ట్రాన్స్ జెండర్ పుష్పిత లయ డిమాండ్ చేశారు. బుధవారం రాజనాల శ్రీహరి నామినేషన్‌ను ఉపసంహరించుకొన్న అనంతరం అనుచితమైన వ్యాఖ్యలు చేయడం పట్ల బీఎస్పీ ఆధ్వర్యంలో వరంగల్ కార్పొరేషన్ ఆవరణంలో బుధవారం పుష్పితలయ మాట్లాడుతూ కెసిఆర్, కేటీఆర్ సూచనల మేరకే ట్రాన్స్ జెండర్స్ ను అవమానపరిచావా? వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిలిచిన మిగతా అభ్యర్థులు మగ వారు కాదా అని సూటిగా ప్రశ్నించారు. బీఎస్పీ తరఫున ఒక ట్రాన్స్ జెండర్ బరిలో నిలిచి ఉంటే బీఆర్ఎస్ పార్టీ నాయకులు తట్టుకోలేక వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే శ్రీహరి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చ రించారు. ట్రాన్స్ జెండర్స్ అందరం ఐక్యమై రాజనాల శ్రీహరి అంతు చూస్తామని సవాల్ విసిరారు.

భద్రకాళి ఆలయంలో వాటర్ ప్లాంట్లు ప్రారంభం

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానములో భక్తుల దాహార్తిని తీర్చేందుకు రెండు నూతన మినరల్ వాటర్ ప్లాంట్లను బుధవారం ప్రారంభించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ వి. అనిల్కుమార్ ఆదేశముల మేరకు దేవస్థానమును సందర్శించు భక్తులు, పర్యాటకుల దాహార్తిని తీర్చుటకు దివీస్ లాబోరేటరీస్, హైదరాబాదువారి సహకారంతో దేవస్థాన ప్రాంగణంలో ఆలయం ప్రక్కన మరొకటి పార్కింగ్ స్థలములో రెండు (2) మినరల్ వాటర్ ప్లాంట్లను దేవస్థాన సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి కె.శేషుభారతి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధానార్చకులు భద్రకాళి శేషు, అర్చకులు, సిబ్బంది మరియు దివీస్ లాబోరేటరీస్ ప్రతినిధులు శ్రీనివాస్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్రను అసెంబ్లీకి పంపాలి

నవతెలంగాణ-శాయంపేట

ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుతోట సమ్మిరెడ్డి, బొమ్మెన రమేష్, మాజీ సర్పంచులు జనగాని మంజుల సత్యం, మంద రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.

కేఆర్ నాగరాజుకు సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్ నాగరాజు గెలుపు కోసం కృషి చేస్తామని పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామ మాదిగ కుల సంఘం నాయకులు బుధవారం ఏకగ్రీవంగా తీర్మానం చేసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి శ్రీనివాస్, మాసానీ భాస్కర్, బిక్షపతి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మనువాద పార్టీలకు మద్దతు ఇవ్వం

నవతెలంగాణ-కాశిబుగ్గ

తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి తప్పడమే కాకుండా మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకు వెళుతున్న బిజెపి పార్టీకి మాదిగలు మద్దతు ఇవ్వబోరని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం వెంకట్రామ జంక్షన్ సమీపంలో ఎమ్మార్పీఎస్ (టీఎస్) కార్యాలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు నామిండ్ల చిన్నస్వామి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశానికి హాజరైన వంగపల్లి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని అన్నారు. ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కేదాసి మోహన్, పందుల సంజీవ, హన్మకొండ, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ కన్నా, కొండ్ర ఎల్లయ్య, ఎలుకటి రాజయ్య, గడ్డం భద్రయ్య పాల్గొన్నారు.

మానవ జీవన విధానంలో 'ప్రకతి పాత్ర' అంశంపై విదార్థులకు ఉపన్యాస పోటీలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

జాతీయ ప్రకతి వైద్య దినోత్సవమును పురస్కరించుకొని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అండ్ గాంధీ జాన్ ప్రతిష్ఠాన్, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక సహకారంతో అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలోని 8, 9వతరగతి చదువుతున్న విద్యార్థులకు 'మానవ జీవన విధానంలో ప్రకతి పాత్ర' అను అంశం పై తెలుగు భాషలో జిల్లా స్థాయిలో నవంబర్ 16 తారీఖున ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేట వరంగల్ నందు నిర్వహించబడతాయని వరంగల్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తాటిపాముల రమేష్, ప్రధాన కార దర్శి పోలేపల్లి రవి తెలిపారు. జిల్లా స్థాయిలు మొదటి బహుమతి రూ.3వేలు, రెండవ బహుమతి రూ.2వేలు, మూడవ బహుమతి రూ.1000లు నగదుతో పాటు షీల్డులను అంద వేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉపన్యాస పోటీలు నవంబర్ 18న హైదరాబాదులో జరుగుతాయని తెలిపారు . మరిన్ని వివరాలకు 7981566031, 9533384082 నంబర్లలో సంప్రదించవలసిందిగా కోరారు.

ఎమ్మెల్యే చల్లాతోనే నా ప్రయాణం

నవతెలంగాణ-గీసుగొండ

నేను పార్టీ మారుతున్నానని వచ్చే అసత్య ప్రచారాలను మండల ప్రజలు నమ్మవద్దని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్ కుమార్ ప్రజలను కోరారు. మండలంలోని మరియాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నామిత్రుడు పార్టీ మారినంత మాత్రాన అతనితో పాటు పార్టీ మారే అభిప్రాయం నాకు లేదని అన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటే నా ప్రయాణం అని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, సిరిసె శ్రీకాంత్, కోట ప్రమోద్, ఆంకతి నాగేశ్వరరావు, బోడకుంట్ల ప్రకాష్, మంద రాజేందర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటువేసి అరూరి రమేష్‌కు అండగా నిలుద్దాం

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణభాస్కర్



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గం అన్ని హంగులతో అభివృద్ధి పథంలో నడిపించిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నాను లక్ష మెజారిటీతో గెలిపించాలని వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ భాస్కర్ కోరారు. బుధవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణంలోని 2 వ డివిజన్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోతు అరుణ భాస్కర్, కౌన్సిలర్ తోటకూరి రాజమణి ప్రసాద్ ఆధ్వర్యంలో, 11వ డివిజన్లో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, డివిజన్ ఇంచార్జ్ మోహన్‌రావు ఆధ్వర్యంలో, 10వ డివిజన్లో కౌన్సిలర్ తుమ్మల రవీందర్ ఆధ్వర్యంలో అరూరి రమేష్ అన్న ని ముచ్చటగా మూడోసారి కూడా రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ వర్ధన్నపేటలో రమేష్ అన్న చేసిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో రెండవ డివిజన్ ఇంచార్జ్ మార్త సారంగపాణి డివిజన్ నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు 10వ డివిజన్‌లో అరూరి రమేష్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. వర్ధన్నపేటను ఎమ్మెల్యే అరూరి రూ.160 కోట్ల నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి అభివద్ధి చేసిన తీరును ప్రజలకు వివరించారు.రానున్న రోజుల్లోనూ మరింత అభివృద్ధి సాధించాలంటే మరోసారి అరూరి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ బడుగు బలహీన వర్గాలకు ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరూరి రమేష్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల కుమారస్వామి , ఇన్చార్జి సిలువేరు కుమారస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్ , సమన్వయ కమిటీ సభ్యులు తుమ్మల యాకయ్య కంజర్ల రవికుమార్, కన్వీనర్ హనుమకొండ సుధాకర్, కో-కన్వీనర్ కంజర్ల మహేష్ డివిజన్ అధ్యక్షులు కొండేటి సంపత్ 100 ఓట్ల ఇన్చార్జులు మల్లెపాక అశోక్, కొండేటి భాస్కర్, కొండేటి సాంబయ్య , నందిపాక భాస్కర్, కొండేటి మహేందర్, జన్ను నవీన్ బాబు, కొండేటి మాధవ్, కన్నం కుమారస్వామి, కొండేటి భాస్కర్, ఐత యాకాంతం, ఎర్ర శ్రావణ్, పసునూరి క్రాంతి కుమార్, తుమ్మల శ్రీధర్, పసునూరి రమేష్, శోభన్ బాబు, కొండేటి బాలు, ఎర్ర గౌతం, తుమ్మల రాదే, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మార్పు కోసం ప్రజల ఎదురు చూపు : కొండా





నవతెలంగాణ-మట్టెవాడ

కెసిఆర్ పాలనతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విసిగి వేజరిపోయారని అందుకే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు దృఢ సంకల్పంతో ఉన్నారని మాజీ మంత్రి, వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కొండా సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ నగరంలోని 26,27 వ డివిజన్లో నీ డివిజన్ చార్బౌలి, అప్నా పాన్ షాప్, రాధికా టాకీస్, గిర్మాజీపేట, బస్ స్టేషన్ రోడ్, గుట్ట కింద, కూరగాయల మార్కెట్ మొదలైన ప్రాంతాలలో కొండా సురేఖ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహవాసులు ప్రజలు పెద్దఎత్తున కొండ సురేఖకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తీరుకు ప్రజలు నిరసించిపోయారని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ మాటకు కట్టుబడి ఉండి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు చేయిగుర్తుపై ఓటేసి గెలిపించేలా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఏమీ చేయలేదని,నేను ఉన్నప్పుడు చేసిన అభివద్ధి కనిపిస్తుందని కొండా సురేఖ ప్రజలకు వివరించారు. ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని వారు సుఖ సంతోషాలతో ఉండేందుకు అవకాశం ఉందని సురేఖ వివరించారు. నియోజకవర్గ ప్రజలకు కొండా దంపతులు ఎల్లవేళలా అండదండగా ఉంటారని చేయి గుర్తు పై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మడిపల్లి కష్ణ, తత్తరి లక్ష్మణ్, మీసాల ప్రకాష్, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, మహిళలు, యువకులు కొండ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ లో కొండ సురేఖ ప్రచారం

కాశిబుగ్గ : కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పు అభ్యర్థి కొండ సురేఖ బుధవారం వరంగల్ (లక్ష్మీపురం) పండ్ల, కూరగాయల మార్కెట్ లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మార్కెట్ అంతా తిరుగుతూ కూరగాయల పండ్ల వ్యాపారులను, హమాలీ కార్మికులను గుమస్తాలను కలిసి ఓటును అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే మోడల్ కూరగాయల మార్కెట్‌కు శంకుస్థాపన చేశానని గుర్తు చేశారు. కూరగాయలు అమ్మే వాళ్లకు షట్టర్స్ ప్లాట్స్ కేటాయించకుండా అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు అమ్ముకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కూరగాయల, పండ్ల మార్కెట్ లను మరింత అభివృద్ధి చేసి అందరికీ షెటర్స్, ప్లాట్స్ అందిస్తానన్నారు. రోడ్లపై వ్యాపారంచేసే వారికి స్ట్రీట్ ప్లాట్స్ వచ్చేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు కాసర్ల రాజు, బత్తుల నవీ న్, వస్కుల రాజు, బొల్లం రాము, కొండ హరి, గులాం, దస్తగిరి, పోలేపాక ఏసు, పాపాని భాస్కర్, బేతి రాజు, నాగరాజు, చెన్నమల రోషన్, నాగరాజు, సత్యనారాయణ రెడ్డి, పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ నాయకులు సాగర్ల శ్రీనివాస్, తత్తరి లక్ష్మణ్, బాషిపాక సదానందం, కొత్తపల్లి శ్రీను, బండి సుధాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే మార్పు సాధ్యం : కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-హసన్‌పర్తి

కాంగ్రెస్ పార్టీ గెలుపుతోని మార్పు సాధ్యమని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి మాజీ జెడ్పీటీసీ పోతరాజు ప్రభాకర్ పలువురితో కలిసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పోతరాజు ప్రభాకర్‌తో పాటు మహిళా, పురుష నాయకులు, కార్యకర్తలకు కేఆర్.నాగరాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ వెంట కాంగ్రెస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మాజీ జెడ్పీటీసీ వింజమూరి వెంకటేశ్వర్లు, మాజీ డివిజన్ అధ్యక్షుడు ఆరెల్లి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, మాజీ ఉపసర్పంచ్ గొర్రె రమేష్, దేవస్థానం మాజీ చైర్మెన్ జన్ను రవీందర్, డివిజన్ యూత్ అధ్యక్షుడు తాళ్ల మధు, రాజేందర్, సాయిని రామరాజు తదితరులున్నారు.

స్వీప్ ద్వారా ఓటర్లలో చైతన్యం : నోడల్ అధికారి రాజేష్

నవతెలంగాణ-వరంగల్

స్వీప్ ద్వారా ఓటర్లలో చైతన్య నింపుతామని నోడల్ అధికారి రాజేష్ అన్నారు.పట్టణ ప్రాంతా ఓటర్ల నమోదు శాతం పెంచమే ధ్యేయంగా వరం గల్ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో బుధ వారం వరంగల్ (తూర్పు)106-నియోజకవర్గ పరిధి డివిజన్ల లోని శాకరాశికుంట, వర్ధన్న పేట్ నియోజకవర్గ పరిధి ఎన్టిఆర్ నగర్,స్లమ్ ప్రాంతాలలో ఓటరు చైతన్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఓటు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతపై స్థానిక ప్రజలకు ర్యాలీలు నిర్వహించి అవగాహన కలిగించడం జరిగిందని, ఈ ర్యాలీలో స్వయం సహాయక మహిళ బృందాల సభ్యురాళ్లతోపాటు స్థానిక మహిళలను,ప్రజలను భాగస్వా ములను చేస్తూ ఓటు ప్రాధాన్యతను వివరించారు. ఎస్విఈఈపి (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్-స్వీప్)- 2023 లో భాగం గా ఓటరు ప్రచారరథంలో ఉంచబడిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ల ద్వారా ఓటు వేయు విధానంతో పాటు వేయబడిన ఓటు నిర్ధారణ వంటి అంశాల పై స్థానిక ఓటర్లకు అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు.అనంతరం ర్యాలీ లో పాల్గొన్న స్థానికులు, సిబ్బంది చే అది కారులు ఓటరు ప్రతిజ్ఞ కార్య క్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో టి ఎం సి రమేష్, సీ వో రజిత, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ ఏ కేటగిరిలో చేర్చవద్దు



నవతెలంగాణ-నర్సంపేట

ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ కేటగిరిలో చేర్చడానికి కాంగ్రెస్ డిక్లరేషన్‌ను ఉపసంహరించుకోవాలని బీసీ ఏ పరిరక్షణ హక్కుల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ బయ్య సాంబమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో గంగపుత్ర సంఘం భవన్‌లో గుంటి సంజీవ అధ్యక్షత నిర్వహించిన సాంబమూర్తి మాట్లాడారు.బీసీ ఏ కులాలు కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. ఆర్థిక, సామాజికంగా వెనుకబడి ఉద్యోగ, విద్యా రంగాలలో వెనుకబడి దుర్భరమైన జీవనం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో బీసీ డీలో కొనసాగుతున్న ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలని కాంగ్రెస్ డిక్లరేషన్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీసీ ఏలో చేర్చడం శాస్త్రీయ విరుద్ధమన్నారు. కామారెడ్డి సభలో కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి వాఖ్యనించడం బీసీ కులాల పట్ల వివక్షతను తెలియజేస్తుందన్నారు. ఓటు బ్యాంకు కోసం కులాల నడుమ చిచ్చుపెట్టి సరైందికాదన్నారు. బీసీ ఏలో 66 కులాలు కాంగ్రెస్ దూరం చేసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. వెంటనే కాంగ్రెస్ డిక్లరేషన్‌ను ఉపసంహరించుకోవాలని లేకపోతే బీసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వరంలో తగిన శాస్తి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో గంగపుత్ర విద్యావంతుల వేదిక అధ్యక్షులు జీజుల సాగర్, తుంగతుర్తి రమేష్, డోలిస్వామి, మేదరబోయిన శ్రీనివాస్, మెదరబోయిన రాంకిషోర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

30 వరకు ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలు : డీఈవో

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ ఉమ్మడి జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ అబ్దుల్‌హై తెలిపారు. ఈ సదంర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్ స్కూల్ (టోస్) పదవతరగతి, ఇంటర్మీడియట్ 2023-24 విద్యా సంవత్సరమునకు అపరాధ రుసుముతో పదవ తరగతి, ఇంటర్ కోర్సుల కోసం స్పెషల్ అడ్మిషన్ల గడువు నవంబర్ 16వ తేది నుండి 30 వరకు పివి.శ్రీహరి పొడగించినట్లు హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ అబ్దుల్ హై, ఓపెన్ స్కూల్ వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావులు తెలిపారు. దూర విద్యా విధానంలో పదవతరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో చేరాలని ఆసక్తి ఉన్న అభ్యర్థులు సమీపంలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాలు గల ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాల్లను సంప్రదించి తగిన సర్టిఫికేట్లను పరిశీలించుకొని ప్రవేశాలు పొందాలని సూచించారు. ఫీజులను మీ సేవ/టీఎస్ ఆన్‌లైన్‌లలో మాత్రమే చెల్లించాన్నారు. మిగితా వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ ఓపెన్ స్కూల్.ఓఆర్‌జీ అనే వెబ్ సైట్‌లో చూడవచ్చని తెలిపారు.

అరూరి హ్యాట్రిక్ విజయానికి కృషి చేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ హ్యాట్రిక్ విజయం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎంపీపీ కమల, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావులు అన్నారు. మండలంలోని కల్లెడలో బుధవారం దళిత కాలనీలో గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. లక్ష మెజార్టీయే లక్ష్యంగా కషి చేస్తున్నామన్నారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రంగు రజిత, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, చౌటపెల్లి ఎంపిటిసి మట్టపల్లి లావణ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని 260బూత్ లో ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి బీ ఆర్ ఎస్ పథకాల అమలుపై స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు ప్రజలకు అవగాహన కల్పిస్తూ జోరుగా ప్రచారం కొనసాగించారు.ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, బోట్ల కిష్టయ్య, బక్కి రాజు, జంగా వీరమల్లు,బందారపు రంజిత్, బోట్ల భాస్కర్,యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్, సంకినేని రామకష్ణ, సింగారపు నిఖిల్ పాల్గొన్నారు.అలాగే మండలంలోని కొంకపాక లో గ్రామ పార్టీ అధ్యక్షుడు వివేక్ ఆధ్వర్యం లో,మండలం లోని తురుకల సోమారం లో సీనియర్ నాయకుడు బూర శ్యామ్ ఆధ్వర్యం లో గడప గడపకు వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సింగ్‌లాల్ పార్టీని వీడడం వల్ల ఎలాంటి నష్టం లేదు

జడ్పిటిసి సింగ్ లాల్ పార్టీ మారడం వల్ల బిఆర్ఎస్ పార్టీకి గాని, ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ గాని ఎలాంటి నష్టం లేదని పర్వతగిరి మండల ఎస్టీ గ్రామ పంచాయితీల ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు.హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ నివాసంలో బుధవారం పర్వతగిరి మండల ఎస్టీ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అరూరి రమేష్ ను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సింగులాల్ పార్టీ వీడడం వల్ల నష్టం కంటే లాభామే ఎక్కువ అని అన్నారు. అరూరి రమేష్ భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పర్వతగిరి మండల ఎస్టీ నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి లునావత్ కమల పంతులు, జితేందర్ రెడ్డి, వెంకన్న నాయక్, ఏఎంసి మార్కెట్ మాజీ డైరక్టర్ లు ఏకాంతం, యుగేందర్ రావు,ఎస్టీ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవ జాత శిశవుల సంరక్షణపై అవగాహన



నవతెలంగాణ-మట్టెవాడ

పుట్టిన శిశువుల సంరక్షణ, మనుగడ శిశువుల అభివద్ధి పైన తల్లులకు , కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడమే నవజాత శిశువుల సంరక్షణ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని హన్మకొండ జిల్లా ఉప వైద్య ఆరోగ్య శా ఖాధికారి డాక్టర్ ఎండి యాకూబ్ పాషా స్పష్టం చేశారు. నవ జాత శిశువుల సంరక్షణ వారోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి లో తల్లులకు గర్భిణీ స్త్రీలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజరైన ఆయన మాట్లాడుతూ ఈవారోత్సవాలను ప్రతి సంవత్సరం నవంబర్ 15 నుండి 21 వరకు జరుపుకుంటామని దీని ముఖ్య ఉద్దేశము అవగాహన కల్పించడమని తెలిపారు. నవజాతశిశువుల మరణాల రేటు 2000లో ప్రతి 1000 సజీవ జననాలకి 44 ఉండగా 2020 శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే ప్రకారంగా ఇది 20 కి తగ్గిందని నవ జాత శిశువుల మరణాలు ముఖ్యంగా ప్రసవ సమయంలో కానీ పుట్టిన 24 గంటల లోపు 40శాతం మరణాలు సంభవిస్తాయని ఆయన తెలిపారు. శిశువు జన్మించిన రోజు నుండి 42 రోజుల లోపు జాగ్రత్తగా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మానస మాట్లాడుతూ నవజాత శిశువులలో ముఖ్యంగా గమనించవలసినవి రికార్డు చేయవలసినవి ఉష్ణోగ్రత, గుండె శ్వాస తీసుకునే విధానము, బరువు పెరుగుతుందా లేదా తగ్గుతుందా అనే విషయాలను వైద్య సిబ్బంది గమనించలన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు వీలైనంత తొందరగా ముర్రుపాలను పట్టించాలని రోజుకు 8 సార్లకు తగ్గకుండా 6 నెలలు నిండే వరకు తల్లి పాలను మాత్రమే ఇవ్వాలని, వ్యాధి నిరోధక టీకాలను తప్పని సరిగా ఇప్పించాలని శిశువులను ఎప్పుడు వెచ్చగా వుంచాలని దీని కొరకు కంగారు మదర్ కేర్ పద్ధతిని అవలంబించాలని అన్నారు. హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, నవజాత శిశు సంరక్షణ కేంద్రం తల్లి పాల బ్యాంక్ సేవలను ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్ర వైద్య అధికారి డాక్టర్ తేజస్విని, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, హెచ్ఇఈఓ చంద్ర శేఖర్, సిహెచ్ఓమాధవ రెడ్డి, భాగ్య లక్ష్మి, సూపర్ వైసర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలకు యూజీసీ గుర్తింపు



నవతెలంగాణ-కాజీపేట

మండలంలోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలకు యూజీసీ అ టానమస్ స్వయం ప్రతిపత్తి స్థాయిని మంజూరు చేశారని కళాశాల చైర్మన్ తాళ్ల మల్లేశం తెలిపారు. బుధవారం కళాశాల నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాలకు అటానమస్ రావడం గర్వకారణంగా ఉందని, కళాశాల స్థాపించిన అతి తక్కువకాలంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించినందుకు కళాశాల అధ్యాపక బృందానికి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రపంచస్థాయి ఇంజనీర్లను, మేనేజ్‌మెంట్ నిపుణులను తయారుచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. వేలు, డైరెక్టర్లు తాళ్ల వంశీ, తాళ్ల చైతన్య, విజయలక్ష్మి, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, అహ్మద్, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తహసిల్దార్ సుభాషిని అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ బుధవారం మానవహారం చేపట్టారు. ప్రతిజ్ఞ చేశారు. ఓటర్లు రాజకీయ నాయకులు చేస్తున్న ప్రలోభాలకు గుడి కాకుండా నిస్వార్థంగా పనిచేసే నాయకులకు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణలో టిఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి అవినీతికి పాల్పడుతున్నారని మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి విమర్శించారు. ఓటు చైతన్య యాత్రలో భాగంగా మడికొండ, కాజీపేట పట్టణ కేంద్రాలలో ప్రధాన కూడలి వద్ద ఆయన మాట్లాడుతూ అబద్ధాలు చెప్పడంలో మిగతా నాయకులకు కేసీఆర్ ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారు. రాష్ట్రంవస్తే జీవితాలు మారతాయని అందరు భావించారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రస్తుతం నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, విద్య ఆరోగ్య వ్యవస్థలు ధ్వంసం అయ్యాయి అన్నారు. ఎందరో బలిదానాలతో వచ్చిన తెలంగాణలో ఫలితాలను మాత్రం కేసీఆర్ అతని కుటుంబ సభ్యుల అనుభవిస్తున్నారని, మరో మారు కెసిఆర్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని పూర్తిగానాశనం చేస్తారని తెలిపారు. మరొకవైపు కేంద్రంలో మోడీ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్లలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, రాష్ట్రం నుండి టాక్సీలను వసూలు చేయడం మినహా అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. కుల మతాల మధ్య చిచ్చులు రేపుతూ ప్రజాభివృద్ధిని మరిచి పాలన సాగిస్తున్న కమలం కారు గుర్తులను ప్రజలు గద్దె దింపాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రజలందరూ మోసపోతున్నారని, ప్రజలు వారి వారి ఓటు హక్కులను బీఆర్ఎస్, బిజెపి అభ్యర్థులకు వేసే ముందు ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్, జిల్లా కార్యదర్శి నరేష్, సుంచు రాజేందర్, కేయూ జాక్ చైర్మన్ మంద వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

దాస్యంకు గౌడ సంఘాల మద్దతు



నవతెలంగాణ- హన్మకొండ

బీసీలకు టిఆర్ఎస్ పార్టీ మాత్రమే అండగా నిలుస్తుందని గౌడ సంఘాల మద్దతు దాస్యం వినయ్‌భాస్కర్ కే ప్రకటిస్తున్నామని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం చెల్లించాల్సిన రూ.20 కోట్ల రూపాయలను మాఫీ చేశారని అన్నారు. గౌడ కులస్తుల సొసైటీని ఏర్పాటు చేసి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నటువంటి ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. దాస్యం వినయ్ భాస్కర్ బీసీ బిడ్డ అని, బీసీ బిడ్డను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. గౌడ సంఘం రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అందరూ అభినందిస్తూ అందరూ బీసీ బిడ్డ దాస్యం వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపిగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్ గౌడ్, పట్టపురం ఏకాంతం గౌడ్, జనగాని వెంకటేశ్వర్లు గౌడ్, తాళ్ల పెల్లి జనార్దన్ గౌడ్, బూర విద్యాసాగర్ గౌడ్, ముసిగుంపుల అంజయ్య గౌడ్, సూరజ్ గౌడ్ బొల్లపెల్లి రవీందర్ గౌడ్, గన్నెబోయిన శరబంధం గౌడ్, బొల్లెపెల్లి సమ్మయ్య గౌడ, శీలం కరుణాగౌడ్, కటుకూరి నాగరాజు గౌడ్, మార్క రవీందర్ గౌడ్, ఐలయ్య గౌడ్, గణేష్‌గౌడ్, కోనూరు కుమార్ గౌడ్, మాచర్ల కుమార్ గౌడ్, మొగుళ్ల హరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షీటమ్స్‌పై అవగాహన



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో బుధవారం హన్మకొండ జులైవాడలోని ఐడియల్ స్కూల్‌లో షీటీమ్ ఎస్సై విద్యాసాగర్ విద్యార్థుల్లో షీటీమ్స్ పనితీరుపై అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎలా ఎదుర్కోవాలో విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉంటే ధైర్యంగా షీటీమ్స్ వాళ్ళకు నేరుగాలేదా వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, షీటీమ్స్ మహిళలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసానిచ్చారు. అమ్మాయిలు తమ ఫోటోలను డీపీలుగా పెట్టవద్దని, వ్యక్తిగత విషయాలు సోషల్ మీడియాలో పోస్టులుపెట్టవద్దని సూచించారు. అమ్మాయిలు ప్రతీ క్షణం అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఆపద వస్తే షీటీమ్స్ సహకారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో షీటీమ్ సిబ్బంది, హెచ్‌ఎం సయ్యద్ సర్ఫరాజుద్దీన్, ఉపాధ్యాయులు దేవేందర్‌రెడ్డి, ఖజా పాషా, స్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓటర్ చైతన్య యాత్ర

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య యాత్రలో భాగంగా బస్సుజాత కార్నర్ మీటింగ్స్ నేడు చేపట్టనున్నట్లు టీడీఎఫ్ ప్రతినిధి మోడం మల్లేష్ తెలిపారు. కార్నర్ మీటింగ్స్‌కి హైకోర్టు న్యా యమూర్తి జస్టిస్ చంద్రకుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి ము రళి, వివిధ కమ్యూనిస్టు విప్లవ పార్టీలకు చెందిన నాయకులు హాజరవుతారన్నారు. ఓటరు చైతన్యంతో సరైన ప్రజాస్వామ్యం దేశంలో నెలకొంటుందన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తెలంగాణ ఆగమే

• వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తెలంగాణ ఆగమేనని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ పరిధి చింతగట్టు, మునిపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నుంచి సుమారు 500 మందికి పైగా యువకులు, మహిళలు చింతగట్టులో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రమేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ కేసీఆర్ 2023 మానిఫెస్టోకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. అభివద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఇచ్చి వారిని కాపాడుకుంటామని అన్నారు. పార్టీలో చేరినవారిలో కాయిత రఘువీరారెడ్డి, చింత రాజు, తంగెల్లపెల్లి కోటి, ఏరుకొండ అనిల్, ముంజ శ్రీకాంత్, సాయికుమార్, మంజూల, అరుణ, శ్రీలక్ష్మి, రజిని, ఇందిరా, సంధ్యారాణి, రమేష్, సుధాకర్, వీరితో పాటు పలువురు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు రుణ విమోచన చైర్మన్ నాగుర్ల వెంకన్న, రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ లలి తా యాదవ్, స్థానిక కార్పొరేటర్ గు గులోతు దివ్యరాణిరాజునాయక్, డివి జన్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం

పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శ నమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండ లంలోని సీతంపేటలో ప్రతియేటాదీపావళి పర్వదినం నుంచి మూడురోజుల పాటు నిర్వహించే నేతకాని కులస్తుల దీపావళి బతుకమ్మ వేడుకలు బుధవారం ముగిసాయి. ఈ సందర్భంగా నేతకాని కులానికి చెందిన మహిళలు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను ఊరేగింపుగా సీతంపేట చెరువు గట్టుకు చేరుకొని ఆటపాటలతో సంబురంగా గడిపారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఊరేగింపులో పాల్గొని నెత్తిన బతుకమ్మతో చెరువు కట్టకు చేరుకొని సంబురంగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒక్క సీతంపేటలోనే దీపావళి పర్వదినం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే నేతకాని కులస్తుల దీపావళి బతుకమ్మ వేడుకలు హనుమకొండ జిల్లాకే ప్రత్యేకత అన్నారు.

తెలంగాణ ఆత్మగౌర పండుగగా జరుపుకునే బతుకమ్మ వేడుకలను పెత్రమాసరోజున రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటే ఒక్క సీతంపేటలో మాత్రమే నేతకాని కులస్తులు మాత్రం దీపావళి పర్వదినం నుంచి మూడు రోజుల పాటు జరుపుకోవడం గ్రామంలో నే ప్రత్యేకత సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్, ఎంపీపీ కేతపాక సునితరాజు, సర్పంచ్ జనగాం శరత్‌కుమార్, ఎంపీటీసీ బండారి రజితచేరాలు, ఉపసర్పంచ్ భగవాన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మ్యాక భగవాన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిర్ర తిరుపతి గౌడ్‌తో పాటు నేతకాని కుల పెద్దలు, మహిళలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మూడోసారి అరూరికి అండగా నిలుస్తాం

ఐనవోలు : గౌడ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న బీఆర్ఎస్ సర్కారుకే గౌడ సోదరులంతా మద్దతుగా నిలుస్తున్నట్లు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతం గౌడ్ తెలిపారు. ఐనవోలులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోని గౌడ కులస్తులు సమావేశం నిర్వహించి వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కు జై కొట్టారు. తాటి పన్ను (రకం) రద్దు, మద్యం దుకాణాల్లో రిజర్వేషన్, గౌడ ఆత్మగౌరవ భవనాల కేటాయింపు, పింఛన్ల పెంపు, మరణ విపత్తు సహాయాన్ని సులభతరం చేయడం, నెక్లెస్ రోడ్డులో నీరా కేఫ్ వంటి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గౌడన్నలు మద్దతుగా నిలవాలని కోరారు. ఎన్నికలు ముగిసిన వెంటనే గౌడన్నలకు తాటిచెట్టు ఎక్కేందుకు సురక్షిత యంత్రసామాగ్రి, స్కూటీలు అందించేందుకు సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారని వివరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గౌడన్నలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాడని..ఆపదలో అండగా నిలుస్తున్నాడని కొనియాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో గౌడ సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు(కమ్యూనిటీ హాళ్లు) మంజూరు ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే అరూరి రమేష్ కే దక్కుతుందని కొనియాడారు.

ముచ్చటగా మూడోసారి అరూరి రమేష్ ను గెలుపించుకుంటామని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బూర విద్యాసాగర్ గౌడ్, హనుమకొండ, జనగాం జిల్లాల అధ్యక్షులు శ్రీపతి గోపి,గడ్డం రాజు, గౌడ యువజన సంఘం అధ్యక్షుడు గొడిశాల సూరజ్ గౌడ్, నాయకులు మునిగాల సంపత్ కుమార్ గౌడ్, బుర్ర రాజశేఖర్ గౌడ్, మధన్ గౌడ్, జక్కుల రమేష్ గౌడ్, మేరుగు రాజేష్ గౌడ్, అంజయ్య గౌడ్, గొడిశాల సుధాకర్ గౌడ్,అంజయ్య గౌడ్, మాజీ జెడ్పీటీసీ సుభాష్ గౌడ్, పరమేశ్వర్ గౌడ్, స్పందన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమ పథకాలే అండగా నిలుస్తాయి : దాస్యం

నవతెలంగాణ-కాజీపేట

అభివద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినమ్ భాస్కర్ అన్నారు. కాజీపేట పట్టణం 47డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు ఆధ్వర్యంలో బాపూజీ నగర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినమ్ భాస్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీ లో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పార్టీని గెలిపిస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు త్వరలోనే ఉంటాయన్నారు. ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతాయని వచ్చే అసెంబ్లీ ఎన్నికల లో టిఆర్ఎస్ పార్టీని అభ్యర్థి అయిన తమ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి దశరథం, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, సీనియర్ నాయకుడు నార్లగిరి రమేష్, గజ్జేట శ్రీనివాస్, పసునూరి మనోహర్, నయిమ్ జుబేర్,రాజు, అఫ్జల్, శ్రీనివాస్, సాంబయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దాస్యంకు ఆంధ్ర తాపీ మేస్త్రీల మద్దతు

హనుమకొండ : ఉమ్మడి రాష్ట్రంలో అణచివేతకు గురైనా తెలంగాణ ప్రాంతాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ సుపరిపాలనలో ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కే మా సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో హనుమకొండ నగరంలో స్థిరపడ్డ ఆంధ్ర తాపీ మేస్త్రీలు వారి కుటుంబ సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్‌ను కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అభివృద్ధిని కొనసాగించేందుకు కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధిని ఆదరించాలని కోరుకుంటూ తనకు మద్దతు ప్రకటించిన ఆంధ్ర తాపీమేస్త్రీలకు హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య శ్రీనివాస్, సుబ్బారావు, బంగారు, మాలకొండయ్య, మాధవరావు, నాగేందర్, సురేష్, నాగరాజు, చిన్న మరియు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఆరు పథకాలకు నేను గ్యారెంటీ : రేవూరి



నవతెలంగాణ-ఆత్మకూర్

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ అమలు పథకాలకు నేను గ్యారెంటీ గెలిచిన వెంటనే అమలు చేస్తానని పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూర్ జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని కామారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు, గూడెప్పాడ్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ ఎంపీపీ బీరం సునంద సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో హనుమకొండలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువగప్పి స్వాగతించారు. అనంతరం రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మొదటిసారి రైతులకు ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని ఇందిరమ్మ గహాల పథకములో ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు, ఇతరకులస్తులకు రూ.5లక్షలు, నిరుపేద మహిళలకు నెలకు రూ. 2500, వృద్దులు వితంతువులందరికి నెలకు రూ.4వేల పెన్షన్, రైతులకు ఏకకాలంలోనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.

విద్యార్థులకు ఉద్యోగం నోటిఫికేషన్, వారిఉన్నత చదువులకు కింద రుణాలు అందించి ప్రోత్సహిస్తామన్నారు. హామీ లిచ్చి అమలు చేయకుంటే నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. 9 సంవత్సరాల నుంచి ఒక్క రేషన్ కార్డు ఇప్పించని చల్లా ధర్మారెడ్డి ఓట్ల కోసం మళ్ళీ ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేయాలని చూస్తున్నారన్నారు. గెలిచిన వెంటనే రేషన్ కార్డులు ఇప్పిస్తానని రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బీరం రజినీకర్‌రెడ్డి, కందికొండ రఘుపతి, చిదిరాల శ్రీనివాస్‌రెడ్డి, కాంతాల సుధాకర్ రెడ్డి, సామల రజనీకర్, మాటేష్ వెంకటేష్, పరికి ప్రభాకర్, మాజీ ఎంపీపీ బీరం సునంద సుధాకర్‌రెడ్డి, పార్టీఅధ్యక్షులు కమలాపురం రమేష్, రాజు, తెలంగాణ ఉద్యమకారుడు లక్కర్స్ లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ కళాశాల యూజీసీ అటానమాస్‌గా గుర్తింపు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

2008వ సంవత్సరంలో ప్రారంభించబడిన ఎస్వీఎస్ గ్రూప్‌ఆఫ్ ఇన్సిట్యూషన్స్ 2010లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌గా ఏఐసిటిఈ గుర్తించబడినది నాక్ ఏ గ్రేడ్ రావడం గర్వించదగిన విషయం మా కళాశాల కృషికి తగ్గట్టు యుజిసి అటానమస్ రావడంలో యుజిసిని అఫ్లికేటెడ్ యూనివర్సిటీ జెఎన్‌టిహెచ్‌యు కి ఎస్‌విఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్స్ అధినేత డాక్టర్ ఈ తిరుమల రావు కృతజ్ఞతలు తెలిపారు. భీమారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యుజిసి విడుదల చేసిన జేఎన్టీయూహెచ్ అనుబంధంగా ఉన్న ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్స్ భీమారం హనంకొండకి నిబంధన - 13 యుజిసి రిజిస్టర్డ్ -2023 ప్రకారం స్వయం ప్రతిపత్తి హోదాను 10 సంవత్సరాలకు కల్పించింది. ఈ హోదా ఈ కళాశాలలోని ఇంజనీరింగ్ ఫార్మసీ ఎంబీఏ కోర్సులకు వర్తిస్తుంది. ఈ విషయాన్ని ఎస్వీఎస్ కళాశాల చైర్మన్ డాక్టర్ తిరుమల రావు ఈ సందర్భంగా ఇందుకు సహకరించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని విద్యార్థులను అభినందించారు అలాగే ఈ అటానమస్ గుర్తింపు వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని సిలబస్‌ను ఆధునిక పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా పాక్షికంగా మార్చుకునే వెసులుబాటును ఈ హెూదాతో లభిస్తుందని తద్వారా మరిన్ని ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు ఇవే కాకుండా అకాడమిక్ క్యాలెండర్ మార్పు అందులో మరిన్ని అకాడమిక్ ఇంటెన్షిప్ అవకాశం లభిస్తుందని దీనిని విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవలసిందని విజ్ఞప్తి చేశారు.




ఎన్నికల బరిలో 28 మంది అభ్యర్థులు

నవతెలంగాణ-పరకాల

ఎన్నికల అధికారులు రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు ప్రకటించడంతో ఈ నెల మూడు నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలై 10తో ముగియడంతో మొత్తం నామినేషన్లు 41 కాగా ఈనెల 13న ఐదుగురు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్‌లో తిరస్కరించబడ్డాయి. మొత్తం పరకాల నియోజకవర్గ అసెంబ్లీ బరిలో 36 మంది నామినేషన్లు వేయగా బుధవారం అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో బరిలో ఉన్న ఎనిమిది మంది అభ్యర్థులు ఉపసంహరించుకోగా మొత్తం 28 మంది అభ్యర్థులు ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల బరిలో పోటీ చేయనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఉపసంహరించుకున్న వారిలో చల్ల జ్యోతి టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయగా ఆమె ఉపసంహరించడంతోపటు మిగతా స్వతంత్ర అభ్యర్థులు బండి శంకర్, ఉప్పాల శ్రీనివాస్, కిరణ్ కుమార్ గౌడ్, భానోత్ అనిల్ కుమార్, టి భాగ్యశ్రీ, టి డేవిడ్ రాజ్, యు అశోక్, వాళ్లు ఉపసంహరించుకోవడం జరిగింది. మిగతా అసెంబ్లీ బరిలో నిలిచిన అభ్యర్థులు బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ బిఎస్‌పిడిఎస్‌పి తెర ప్రాంతీయ పార్టీలతో పాటు మరికొంత తంత్ర అభ్యర్థులుగా పోటీ చేయడంతో పాటు ఈ ఎన్నికల బరిలో నేషనల్ హైవే గ్రీన్ షీల్డ్ రోడ్ ద్వారా భూమి కోల్పోయిన బాధిత రైతులు ఎన్నికల బరిలో ఉండడం గమనార్హం.

కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొమ్మిదేళ్ల కెసిఆర్ పాలనలో సామాన్య ప్రజానీకానికి ఒరిగిందేమీ లేదని, కుటుంబ సభ్యులకు మంత్రుల పదవులు ఇచ్చి కుటుంబపాలన కొనసాగిస్తున్నారని, సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారని మాలూరు ఎమ్మెల్యే, భూపాలపల్లి నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ కేవై.నంజే గౌడ అన్నారు. మండలంలోని సాధోనిపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి, నూర్జహాన్ పల్లి, గంగిరేణిగూడెం, సూర్యానాయక్ తండ, కొప్పుల గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువాలు కప్పి జీఎస్ఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి రాజకుమార్, వైయస్సార్ టిపి జిల్లా అధ్యక్షుడు కిషన్, పార్టీమండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, డిటి రెడ్డి, చిందం రవి, మారపల్లి రవీందర్, డిజే నాగరాజు, దుబాసి కృష్ణమూర్తి, కుమారస్వామి, మార్కండేయ, కట్టయ్య, రాజేందర్, రాజు పాల్గొన్నారు.

బాల బాలికల పట్ల వివక్షత విడనాడాలి

నవతెలంగాణ-కమలాపూర్

సమాజంలో బాల బాలికల పట్ల వివక్షత మానాలని బాలల పరిరక్షణ కమిటీ మెంబర్ దామోదర్ అన్నారు. బుధవారం మండలంలోని ఎంజెపి బాలుర కాలేజీలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష అధ్యక్షతన, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలల పరిర క్షణ కమిటీ మెంబర్ దామోదర్ మాట్లాడుతూ సమాజంలో బాల బాలికలకు సమాన హక్కులు కల్పించబడ్డాయని గుర్తు చేశారు. లింగ సమానత్వం, బాల కా ర్మికుల చట్టం, ఫోక్సోచట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంజెపి వైస్ ప్రిన్సిపాల్ కవిత, జిల్లా మహిళ సాధికారత కేంద్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ కల్యాణి, సోషల్‌వర్కర్ సునీత, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక, సుజాత, అంగన్వాడి టీచర్స్ పద్మ, రజిత, పద్మ కుమారి, శారదా తదితరులు పాల్గొన్నారు.

